


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## రబీ సీజన్‌లో సమృద్ధిగా యూరియా, ఎరువులు

- మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- కేంద్రం కేటాయింపు, సహకరించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి కృతజ్ఞతలు

4

## ప్రధాని విశాఖ పర్యటన..

# డబుల్ సక్సెస్ చేద్దాం!





- అందరి లక్ష్యం ఇదే కావాలి
- మిషన్ మోడ్‌తో పనిచేసి విజయవంతం చేయాలి
- ఏపీ భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉంది
- గతంలో విజయవాడ రోడ్‌షో కంటే మిన్నగా జరగాలి
- పొరపాట్లు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయండి
- అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రి లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం
- విశాఖ కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం

2

నేడు పశ్చిమగోదావరిలో మంత్రి లోకేష్ పర్యటన

## వైసీపీ ఐదేళ్ల పాలనలో..

# ఉత్తరాంధ్రను ఉద్ధరించిందేమిటి?



- ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదు, ఉన్నవాటినీ తరిమేశారు
- రైల్వేజోన్‌కు భూమి కూడా ఇవ్వలేదు
- ఫేక్ పార్టీ వైసీపీ.. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై తప్పుడు ప్రచారం
- ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు
- విశాఖకు ఐటీ కంపెనీలు తీసుకువస్తాం
- ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి చర్యలు
- వైసీపీ కుంభకోణాలపై త్వరలోనే యాక్షన్!
- విశాఖలో విలేకరులతో మంత్రి నారా లోకేష్

3

## జైళ్లలో అధ్వాన్న పరిస్థితులు..

# గత ప్రభుత్వ నిర్వాకమే

- శాంతి, భద్రతలను గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం
- విశాఖ సెంట్రల్ జైల్లో ఘటనలపై విచారణ
- బాధ్యులపై కఠినచర్యలు
- హోం మంత్రి అనిత స్పష్టీకరణ

4



## ఏపీ పర్యాటకం..

# పెట్టుబడులకు అనుకూలం

- టూరిజానికి పరిశ్రమ హోదా కల్పించిన తొలి రాష్ట్రం
- పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు, రాయితీలు
- ప్రకృతి రమణీయ ప్రాంతాలకు రాష్ట్రం నెలవు
- ఏపీటీఏ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి కందుల దుర్గేష్

4



# వ్యాపారులకు అండగా ఉంటాం

- ఎంపీ కేశినేని శివనాథ్
- ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా డూండీ రాకేష్ ప్రమాణ స్వీకారం
- శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన ఎంపీ

5



చైతన్యరథం

## ప్రధాని విశాఖ పర్యటన..

# డబుల్ సక్సెస్ చేద్దాం!

- అందరి లక్ష్యం ఇదే కావాలి
- మిషన్ మోడ్‌తో పనిచేసి విజయవంతం చేయాలి
- ఏపీ భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉంది
- గతంలో విజయవాడ రోడ్‌షో కంటే మిన్నగా జరగాలి
- పొరపాట్లు లేకుండా పటిష్ట ఏర్పాట్లు చేయండి
- అధికారులు, ప్రజాప్రతినిధులకు మంత్రి లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల బృందం దిశానిర్దేశం
- విశాఖ కలెక్టరేట్‌లో సమీక్షా సమావేశం




విశాఖపట్నం (చైతన్యరథం): అందరూ కలిసికట్టుగా మిషన్ మోడ్‌తో పనిచేసి ఈ నెల 8న విశాఖలో జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటనను విజయవంతం చేయాలని ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ప్రధాని ఏపీ వస్తున్నారని, ఇదొక చరిత్రాత్మక పర్యటన అని పేర్కొన్నారు. అందరూ ఏకైక లక్ష్యంతో పనిచేసి, గతంలో ఎన్నడూ జరగని విధంగా ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. ఇందుకు అధికారులు, కూటమి నేతలు బాధ్యతలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో ఏర్పాట్లకు సంబంధించి విశాఖ కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులు, కూటమి ప్రజాప్రతినిధులతో మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని మంత్రుల బృందం ఆదివారం సమీక్షా సమావేశం నిర్వహించింది. ఈ సందర్భంగా ప్రధాని పర్యటనకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు మంత్రుల బృందం దిశానిర్దేశం చేసింది.

### ప్రధాని పర్యటన రాష్టానికి ఎంతో కీలకం

ప్రధాన మంత్రి పర్యటన రాష్ట్రానికి ఎంతో కీలకం అని, రాష్ట్ర భవిష్యత్ ఈ పర్యటనపై ఆధారపడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ వ్యాఖ్యానించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధికి మోదీ ఎంతో మద్దతుగా నిలుస్తున్నారని, ఏ రాష్ట్రానికి కేటాయించనంతగా ప్రాజెక్టులను, నిధులను ఏపీకి కేటాయించారని తెలిపారు. రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో పరుగులు పెట్టించేందుకు కేంద్ర మద్దతు చాలా అవసరం. అభివృద్ధి వికేంద్రీకరణ ఎన్డీయే నినాదం. ఇదేదో కేవలం ఉత్తరాంధ్రకు సంబంధించిన పర్యటన కాదు.. మొత్తం ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్‌కు సంబంధించినది. మనం కూడా సింగిల్ ఎజెండాతో బూత్ స్థాయిలో మానిటరింగ్ చేసి ప్రధాని పర్యటనను విజయవంతం చేయాలి. అందుకు తగ్గట్లుగా ప్రధాని రోడ్ షో, బహిరంగ సభకు ఘనంగా ఏర్పాట్లు చేయాలి. గతంలో విజయవాడలో జరిగిన ప్రధాని రోడ్ షో కంటే మిన్నగా జరగాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికీ విజయవాడ రోడ్ షో, చిలకలూరిపేటలో జరిగిన బహిరంగ సభల గురించి ప్రధాని ప్రస్తావిస్తుంటారని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ గుర్తుచేశారు.

### సింగిల్ బారికేడ్లు ఏర్పాటు చేయాలి

ప్రధానమంత్రి రోడ్ షోకు సంబంధించి ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా సింగిల్ బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసు



ఉన్నతాధికారులకు మంత్రుల బృందం సూచించింది. ఎంతమంది తరలివచ్చినా ఎలాంటి ఆంక్షలు విధించకుండా అందరినీ అనుమతించాలన్నారు. ఈ సందర్భంగా అధికారులకు మంత్రులు పలు సూచనలు చేశారు. రోడ్ షో ను విభాగాల వారీగా విభజించి ప్రజాప్రతినిధులకు, అధికారులకు బాధ్యతలు అప్పగించారు. రోడ్ షో, బహిరంగ సభలకు సంబంధించి పర్యవేక్షణ బాధ్యతలను మూడు పార్టీల నుంచి ఒక్కొక్క ప్రజాప్రతినిధి చొప్పన ముగ్గురికి సమన్వయ బాధ్యతలు అప్పగించారు. క్యార్యక్రమానికి హాజరైన ప్రజలు సురక్షితంగా తమ ఇళ్లకు చేరేలా పటిష్ట ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. బహిరంగ సభలో నియోజకవర్గాల వారీగా బ్లాక్‌లు ఏర్పాటుచేయాలని, ప్రజాప్రతినిధులు సమన్వయ బాధ్యతలు తీసుకోవాలని సూచించారు.

### అంచనా 3 లక్షల మంది

ప్రధానమంత్రి బహిరంగ సభకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు తూర్పుగోదావరి జిల్లా నుంచి సుమారు 3 లక్షల మంది వరకు హాజరయ్యే అవకాశం ఉందని అంచనా వేసి, ఇందుకు తగ్గట్లుగా వసతులు, భోజన సదుపాయం కల్పించాలని మంత్రుల బృందం ఆదేశించింది. జనసమీకరణ, పార్కింగ్, పాస్‌ల పంపిణీపైనా సమావేశంలో చర్చించారు. ద్విచక్ర వాహనాలపై వచ్చేవారికి కూడా పార్కింగ్ ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాల కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### ప్రధాని బహిరంగ సభ స్థలాన్ని పరిశీలించిన మంత్రుల బృందం

ఈ నెల 8వ తేదీన ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొనే బహిరంగ సభ స్థలాన్ని మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలోని మంత్రుల బృందం పరిశీలించింది. ప్రాంగణం మొత్త కలియతిరిగి అధికారులకు పలు సూచనలు చేసింది. ఈ కార్యక్రమంలో కూటమి ప్రజాప్రతినిధులు, నాయకులు, పాల్గొన్నారు.

### విశాఖ ఎయిర్ పోర్ట్‌లో మంత్రి లోకేష్‌కు ఘన స్వాగతం

ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై సమీక్షించేందుకు వచ్చిన రాష్ట్ర విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్‌కు ఆదివారం ఉదయం విశాఖ విమానాశ్రయంలో ఘన స్వాగతం లభించింది. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి మంత్రికి స్వాగతం పలికారు.

### నేడు పశ్చిమగోదావరిలో మంత్రి లోకేష్ పర్యటన

అమరావతి (చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సోమవారం పశ్చిమగోదావరి జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 7.30 గంటలకు ఉండవల్లి నివాసం నుంచి రోడ్డు మార్గంలో బయలుదేరి 10.00 గంటలకు ఉండి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రాంగణానికి చేరుకుంటారు. పూర్తిగా పునర్ నిర్మించిన 108 ఏళ్ల హైస్కూల్ భవనాన్ని ప్రారంభిస్తారు. అక్కడి నుండి రోడ్డు మార్గంలో బయలుదేరి 11 గంటలకు కాళ్ల మండలం పెద అమిరం గ్రామానికి చేరుకుని దివంగత రతన్ టాటా విగ్రహం ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొంటారు. 11.45 గంటలకు భీమవరం మండలం చిన అమిరం గ్రామంలోని ఎస్ఆర్ కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుని అక్కడ జరిగే సమావేశంలో పాల్గొంటారు.

మధ్యాహ్నం 12.40 గంటలకు పెద అమిరంలోని జువ్వలపాలెం రోడ్డులో డిప్యూటీ స్పీకర్ కె.రఘురామకృష్ణంరాజు నివాసాన్ని సందర్శిస్తారు. అనంతరం ఉత్తమ కార్యకర్తలతో సమావేశం అవుతారు. 2.45 గంటలకు భీమవరంలోని నరసయ్య అగ్రహారం, కుముదవల్లి రోడ్డులోని రఘుకుల టవర్స్‌లో కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ నివాసానికి వెళతారు. సాయంత్రం 4.30 గంటలకు అక్కడి నుండి బయలుదేరి 6.30 గంటలకు ఉండవల్లి నివాసానికి చేరుకుంటారు.





## వైసీపీ ఐదేళ్ల పాలనలో..

# ఉత్తరాంధ్రను ఉద్ధరించిందేమిటి?

- ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదు, ఉన్నవాటినీ తరిమేశారు
- రైల్వేజోన్‌కు భూమి కూడా ఇవ్వలేదు
- ఫేక్ పార్టీ వైసీపీ.. విశాఖ స్టీల్‌ప్లాంట్‌పై తప్పుడు ప్రచారం
- ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు
- విశాఖకు ఐటీ కంపెనీలు తీసుకువస్తాం
- ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధికి చర్యలు
- వైసీపీ కుంభకోణాలపై త్వరలోనే యాక్షన్!
- విశాఖలో విలేకరులతో మంత్రి నారా లోకేష్



విశాఖపట్నం (చైతన్యరథం): ఉత్తరాంధ్ర కోసం గత ఐదేళ్లలో వైసీపీ చేసిందేమీ లేదని, కనీసం రైల్వే జోన్‌కు భూమి కూడా ఇవ్వలేదని, ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ధ్వజమెత్తారు. ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన ఏర్పాట్లపై ఆదివారం విశాఖ కలెక్టరేట్‌లో ప్రజాప్రతినిధులు, కూటమి నేతలు, అధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష నిర్వహించారు. అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. ప్రధాని పర్యటన ఏర్పాట్లపై ఉత్తరాంధ్ర ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేసుకున్నామన్నారు. 8వ తేదీన ప్రధానమంత్రి మన రాష్ట్రానికి వస్తున్నారు. అందులో భాగంగా సుమారు కిలోమీటర్ వరకు రోడ్ షో ఉంటుంది. దీనితర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేస్తారు. 2014 నుంచి ఎన్డీయే ప్రభుత్వ నినాదం ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ. ఇందులో భాగంగా దాదాపు ఐదు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాం. అనకాపల్లి జిల్లా నక్కపల్లిలో బల్క్ డ్రగ్ పార్క్‌కు శంకుస్థాపన చేస్తున్నాం. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ.. దాదాపు రూ.70వేల కోట్ల పెట్టుబడితో ఉత్తరాంధ్రలో ప్లాంట్ రాబోతోంది.

నెల్లూరుకు వచ్చేసరికి చెన్నై-విశాఖ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా కృష్ణపట్నంలో క్రిస్ సిటీ నోడ్‌ని కేంద్ర ప్రభుత్వం శాంక్షన్ చేసింది. నిధులు కూడా కేటాయించారు. ఆ నోడ్ వల్ల పెట్టుబడులు, లక్షలాది మందికి ఉద్యోగాలు వస్తాయి. దీనికి కూడా ప్రధాని శంకుస్థాపన చేస్తారు. రాష్ట్రంలో పలు జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతోంది. సుమారు రూ.5వేల కోట్లు ఖర్చుతో కొత్త ప్రాజెక్టులు చేపట్టనున్నాం. ఇప్పటికే పూర్తైన ప్రాజెక్టులను ప్రధానమంత్రి ప్రారంభించనున్నారు. విశాఖ రైల్వే జోన్ అందరి కల. జోనల్ హెడ్ క్వార్టర్ విశాఖలో ఉండాలని ఉత్తరాంధ్ర ప్రజలు కోరుకుంటున్నారు. గత ప్రభుత్వం కనీసం భూమి కూడా కేటాయించలేదు. అందువల్లే జోన్ ఏర్పాటు ఆలస్యమైంది. మన ప్రభుత్వం రాగానే అవసరమైన భూమి కేటాయించింది. రైల్వేజోన్ హెడ్ క్వార్టర్ ఏర్పాటుచేసేందుకు ప్రధాని శంకుస్థాపన చేయనున్నారు. ఇవేకాకుండా రైల్వేకు సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు కూడా ప్రధానమంత్రి శంకుస్థాపన చేయనున్నారని మంత్రి లోకేష్ వివరించారు.

### ప్రధాని రోడ్ షోను డబుల్ సక్సెస్ చేయాలి

అన్ని ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ఎన్డీయే ప్రభుత్వం కృషిచేస్తోంది. ప్రధాని బహిరంగ సభను ప్రజలందరూ విజయవంతం చేయాలని కోరుతున్నాం. చిలకలూరిపేటలో గతంలో ఎన్నికలకు ముందు నిర్వహించిన బహిరంగ సభ బంపర్ సక్సెస్ అయింది. విజయవాడలో రోడ్ షో చేశారు. అది కూడా సక్సెస్ అయింది. ప్రధాని మోదీ విశాఖ పర్యటనను కూడా డబుల్ సక్సెస్ చేయాలనే తపనతో పనిచేస్తున్నాం. ప్రజలు కూడా స్వచ్ఛందంగా తరలివచ్చి ప్రధానికి అండగా నిలబడాలి. గత కేంద్ర బడ్జెట్ లో కూడా ఏపీకి ప్రత్యేక కేటాయింపులు చేశారు. దారితప్పిన రాష్ట్రాన్ని సరైన దారిలో పెట్టాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఇప్పటికే చాలా అప్పులపాలయ్యాం. అప్పులపై వడ్డీలు కట్టేందుకే అవస్థలు పడుతున్నాం. ఈ పరిస్థితుల్లో కేంద్ర సహకారం చాలా అవసరం. పోలవరానికి రూ.2వేల కోట్ల నిధులు ఇచ్చారని మంత్రి లోకేష్ తెలిపారు. నిర్వాసితులకు పరిహారం చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.900 కోట్లు విడుదల చేసిందని వివరించారు.

### ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది?

ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడుల ద్వారా దాదాపు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ఆర్థిక ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారం అందిస్తున్నాయి. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదు. తప్పుడు ప్రచారాలు మానుకోవాలి. వైసీపీ ఫేక్ పార్టీ. ఉత్తరాంధ్రకు వైసీపీ ఐదేళ్లలో ఏం చేసింది? కనీసం రైల్వే జోన్‌కు భూమి కూడా ఇవ్వలేదు. ఒక్క ఐటీ కంపెనీ తీసుకురాలేదు. ఉన్న కంపెనీలు కూడా వెళ్లిపోయాయి. టీసీఎస్‌ను మేం తీసుకువచ్చాం. రుషికొండ విధ్వంసం తప్ప వైసీపీ హయాంలో ఉత్తరాంధ్రకు చేసిందేమీ లేదు. గతంలో మేం డేటా సెంటర్ తీసుకువస్తే వైసీపీ పాలకులు దానిని మహారాష్ట్రకు తరిమేశారు. లులూను తరిమేశారు. హెచ్ఎస్‌బీసీ మూతపడింది. కియా పరిశ్రమను చంద్రబాబు తీసుకువస్తే.. ఆత్మలతో మాట్లాడే జగన్ రెడ్డి.. వైఎస్ తీసుకువచ్చారని దుష్ప్రచారం చేశారు. టీసీఎస్ విషయంలో కూడా ఇంతే. హుద్ హుద్, తిత్లీ తుఫాను, విజయవాడ వరదల సమయంలో సాయం ప్రకటించిన జగన్ రెడ్డి.. ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో చెప్పాలి. రాష్ట్ర సమగ్రాభివృద్ధి మా నినాదం. విశాఖను ఐటీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని మంత్రి లోకేష్ స్పష్టం చేశారు.

### ఏ రాష్ట్రంలోనూ ఇంత పెన్షన్ ఇవ్వడం లేదు

సీపీఎస్ రద్దు, సంపూర్ణ మద్యపాన నిషేధం చేస్తామన్న ఐదేళ్ల పాలనలో జగన్ రెడ్డి ఎందుకు చేయలేదు? వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచేందుకు ఐదేళ్ల సమయం తీసుకున్నారు. మేం అధికారంలోకి వచ్చిన మొదటి వంద రోజుల్లో వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచాం. దేశంలో ఏ రాష్ట్రంలోనూ రూ.4 వేల పెన్షన్ ఇవ్వడం లేదు. అన్న క్యాంటీన్లు తిరిగి ప్రారంభించాం. దీపం పథకం అమలు చేస్తున్నాం. తల్లికి వందనం ఎప్పటి నుంచి అమలు చేసేదీ ప్రకటించాం. రైతులకు ఇవ్వాల్సిన నిధులకు కూడా తేదీలు ప్రకటించాం. మత్స్యకారులకు వేట నిషేద భృతి ఇస్తున్నాం. వైసీపీ హయాంలో మత్స్యకారులకు ఎందుకు బకాయిలు పెట్టారు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు ఎందుకు పెట్టారు? స్కూల్ కిట్స్‌కు వెయ్యి కోట్ల రూపాయల బకాయిలు పెట్టారు. అవన్నీ మేం చెల్లిస్తున్నాం. ఎన్టీఆర్ వైద్యసేవకు రూ.1800 కోట్లు బకాయిలు పెడితే మేం చెల్లిస్తున్నాం. మేం పారిపోవడం లేదు. ప్రతి నెల రూ.4వేల కోట్ల లోటుతో బడ్జెట్ నడుస్తోంది. ఉద్యోగులకు జీతాలు ఇవ్వడానికే ప్రభుత్వం ఇబ్బందులు పడుతోంది. కేంద్రం సహకారంతో నెట్టుకుని వస్తున్నాం. తిరిగి పట్టాలెక్కించడానికి కొంత సమయం పడుతుంది. వైసీపీ విధ్వంసం వల్లే ఇదంతా. పారిశ్రామిక వేత్తలను గతంలో వైసీపీ పెద్దలు ఇబ్బందులు పెట్టడంతో వారు పెట్టుబడులు పెట్టేందుకు భయపడుతున్నారని మంత్రి లోకేష్ తెలిపారు.

### ఉత్తరాంధ్రకు ఐటీ కంపెనీలు తీసుకువస్తాం

ఉత్తరాంధ్రకు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తాం. విశాఖ మధురవాడలోని మిలీనియం టవర్‌లో టీసీఎస్ కంపెనీ ఏర్పాటవుతుంది. టీసీఎస్ సొంత భవనాల నిర్మాణానికి రెండు, మూడేళ్ల సమయం పడుతుంది. అప్పటి వరకు మిలీనియం టవర్‌ను ట్రాన్సిట్ బిల్డింగ్‌గా వినియోగించుకుంటూ, ఫేజ్-1లో రెండు వేల మందికి ఉద్యోగాలు కల్పిస్తారు. టీసీఎస్ సొంత భవనాల నిర్మాణానికి అవసరమైన భూములు కూడా చూపిస్తాం. విశాఖలో ఐటీ కంపెనీలకు పెద్ద సెంటర్ కూడా నిర్మిస్తామని మంత్రి లోకేష్ చెప్పారు.

### గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు

గిరిజనులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తాం. అరకు కాఫీని రూ.300 కోట్ల నుంచి రూ.3వేల కోట్ల బ్రాండ్‌కు తీసుకువెళ్తాం. గంజాయి నియంత్రణకు ప్రత్యేకంగా ఈగల్ టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుచేశాం. దీనికి అదనంగా నిధులు కూడా కేటాయిస్తున్నాం. గంజాయి సాగుని కట్టడి చేస్తాం. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో డ్రగ్స్ వద్దు బ్రో నినాదంతో ముందుకు వెళ్తున్నామని మంత్రి లోకేష్ తెలిపారు.

### మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం

బీసీల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కృషిచేస్తోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా సీఎస్, డీజీపీ, టీటీడీ ఈవో పదవుల్లో బీసీ సామాజికవర్గాలకు చెందిన అధికారులకు అవకాశం కల్పించాం. మంత్రులందరం కలిసికట్టుగా పనిచేస్తున్నాం. లోపాలు ఏవైనా ఉంటే ఓపెన్‌గా మాట్లాడుకుంటున్నాం. వైసీపీది దుష్ప్రచారం మాత్రమే. మేం పరదాలు కట్టుకుని తిరగడం లేదు. జగన్ సెక్యూరిటీతో పోల్చుకుంటే చంద్రబాబుది 30శాతమే అని మంత్రి లోకేష్ వివరించారు.

### సీఎం సతీమణి కోసం క్యాంప్ ఆఫీసా?

రుషికొండ భవనాలను ఏం చేయాలో మాకే అర్థం కావడం లేదు. రూ.700 కోట్లు దుర్వినియోగం చేశారు. కూల్చేసిన పాత బిల్డింగ్ విలువ మరో రూ.300 కోట్లు. మొత్తం వెయ్యి కోట్లు వృథా అయ్యాయి. వైసీపీ హయాంలో సీఎం సతీమణి కోసం క్యాంప్ ఆఫీసు నిర్మాణం చాలా వింతగా ఉంది. ముఖ్యమంత్రి సతీమణి కోసం క్యాంప్ ఆఫీసు ఎప్పుడూ వినలేదు. దేశంలో కూడా ఎక్కడా లేదు. సజ్జల రామకృష్ణారెడ్డి అటవీ భూముల ఆక్రమణ, మద్యం అక్రమాలపై విచారణ జరుగుతోంది. వైసీపీ హయాంలో అన్ని కుంభకోణాలపైనా విచారణ జరుగుతోంది. త్వరలో యాక్షన్ ఉంటుందని నేను భావిస్తున్నా. వాలంటీర్ల గురించి మొసలి కన్నీరు కారుస్తున్న జగన్ రెడ్డి.. ఆయన హయాంలో వాలంటీర్ల నియామక జీవోను ఎందుకు రెన్యువల్ చేయలేదని మంత్రి లోకేష్ నిలదీశారు.

### ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తాం

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన కోసం రూ.5వేల కోట్లు అవసరం. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత ఎన్డీయే ప్రభుత్వం తీసుకుంటుంది. గత వైసీపీ ప్రభుత్వం చేతగానితనం వల్ల 5 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి దూరమయ్యారు. జూనియర్ కాలేజీలను పట్టించుకోలేదు. సాంఘిక సంక్షేమ హాస్టల్స్‌ను పట్టించుకోలేదు. వాటన్నింటిపైనా తాము దృష్టిపెట్టామని మంత్రి లోకేష్ తెలిపారు.

## జైళ్లలో అధ్వాన్న పరిస్థితులు..

# గత ప్రభుత్వ నిర్వాకమే



- శాంతి,భద్రతలను గాలికొదిలేసిన వైసీపీ ప్రభుత్వం
- విశాఖ సెంట్రల్ జైల్లో ఘటనలపై విచారణ
- బాధ్యులపై కఠినచర్యలు
- హెూం మంత్రి అనిత స్పష్టీకరణ

విశాఖపట్నం (చైతన్యరథం): గత ప్రభుత్వ నిర్వాకం వల్లనే జైళ్లలో పరిస్థితులు దారుణంగా మారాయని రాష్ట్ర హెూం మంత్రి వంగలపూడి అనిత ధ్వజమెత్తారు. గత వైసీపీ పాలనలో శాంతి,భద్రతలను గాలికొదిలేశారని మండిపడ్డారు. విశాఖ సెంట్రల్ జైలులో ఖైదీల వద్ద సెల్‌ఫోన్ కనిపించిందన్న ఆరోపణలు రావటంతో ఆమె ఆదివారం సెంట్రల్ జైలును సందర్శించారు. జైల్లో ప్రస్తుత పరిస్థితి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. విశాఖ సెంట్రల్ జైల్లో గంజాయి సరఫరా ఆరోపణలు వచ్చాయని, పూర్తి స్థాయిలో విచారణ చేయిస్తున్నామన్నారు. ఈ జైలు లోపల చోటుచేసుకున్న వివాదాస్పద ఘటనలపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఇప్పటికే కొంతమందిని విశాఖ కేంద్ర కారాగారం నుంచి ఇతర జైళ్లకు బదిలీ చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్లే జైళ్లలో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని మండిపడ్డారు. విశాఖ జైలులో ఘటనలపై కమిటీ వేసినట్లు చెప్పారు. పది రోజుల్లో నివేదిక రాగానే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇటీవలే జైలులో సెల్ ఫోన్లు బయటపడ్డాయి. అవి బయటపడిన చోట కూడా పరిశీలించాం. విచారణ అనంతరం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటాం. ఫోన్‌లో ఎవరు ఎవరితో మాట్లాడారో తెలుసుకుని వారిపై కూడా చర్యలు తీసుకుంటామని మంత్రి అనిత తెలిపారు.

### జైల్‌లో గంజాయి మొక్క

జైల్‌లో గంజాయి మొక్క కనిపించిందని, విధులు సమర్థవంతంగా నిర్వహించకపోతే, సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని, ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని హెూంమంత్రి అనిత స్పష్టం చేశారు. విచారణ చేసిన తర్వాతే విశాఖ సెంట్రల్ జైల్‌లో ఉద్యోగులను బదిలీలు చేస్తామని, ఇప్పటి వరకు ఎవ్వరినీ సస్పెండ్ చేయలేదని ఆమె తెలిపారు. యూనిఫాం సర్వీసులో ఉన్నవారు ధర్నాలో, బందులో పాల్గొనకూడదన్నారు. కొత్త సూపరింటెండెంట్ సెంట్రల్ జైల్‌ను ప్రక్షాళన చేస్తున్నారన్నారు. టెక్నాలజీని కూడా ఉపయోగించుకుంటామని, సెంటర్ జైల్లో పదిరోజులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. విశాఖ సెట్రల్ జైల్ నుండి కొంతమంది ఖైదీలను రాజమండ్రి జైల్‌కు తరలిస్తున్నామన్నారు. గత ఐదు సంవత్సరాల్లో ప్రజా ప్రతినిధులెవరూ సెంట్రల్ జైల్‌ను సందర్శించిన దాఖలాలు లేవని విమర్శించారు.

కాగా విశాఖ సెంట్రల్ జైలు భద్రత, కదలికలపై ఎన్నో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జైల్లోని బ్యారెక్స్‌ల్లో జైలు సూపరింటెండెంట్ మహేష్ బాబు ఆధ్వర్యంలో జైల్లోని అన్ని బ్లాక్‌ల్లో అధికారులు సోదాలు నిర్వహించారు. నాలుగు రోజుల నుంచి జరిపిన తనిఖీల్లో మూడు సెల్ ఫోన్లు, ఒక సెల్ బ్యాటరీ, రెండు డేటా కేబుళ్లు స్వాధీనం చేసుకున్నామని అధికారులు వెల్లడించారు. విశాఖ మాజీ ఎంపీ కుటుంబం కిడ్నాప్ కేసులో నిందితుడు హేమంత్ కుమార్ సెల్‌లో నాలుగు రోజుల క్రితం రెండు సెల్ ఫోన్లు, బ్యాటరీ, రెండు డేటా కేబుళ్ళు దొరికాయి. శనివారం నర్మదా బ్లాక్ లో జైలు సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే హెూంమంత్రి అనిత తాజాగా విశాఖ సెంట్రల్ జైలును సందర్శించారు.

# రబీ సీజన్‌లో సమృద్ధిగా యూరియా, ఎరువులు

- మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడి
- కేంద్రం కేటాయింపు, సహకరించిన కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడికి కృతజ్ఞతలు



అమరావతి (చైతన్యరథం): రబీ సీజన్‌లో రాష్ట్రానికి సమృద్ధిగా యూరియా, ఇతర ఎరువులను కేంద్రం కేటాయించిందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ఇందుకు చొరవ చూపించి, పూర్తి సహాయసహకారాలు అందించిన కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. రబీ సీజన్‌కు 21.31 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరం కాగా, అంతకు మించి 22.30 లక్షల టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించిందన్నారు. యూరియా ఎరువు ప్రస్తుత జనవరి నెలకు 2.29 లక్షల మెట్రిక్ టన్నులు అవసరం కాగా, కేంద్రం 2.32 లక్షల మెట్రిక్ టన్నులను యూరియాను కేటాయించింది. రబీ సీజన్ పంట కాలానికి అవసరం మేర అన్ని రకాల ఎరువులను లక్ష్యానికి మించి కేంద్రం కేటాయించింది. ఈ కేటాయింపుల్లో ముఖ్యముగా దేశీయంగా తయారై, సరఫరాకు అందుబాటులో వుండే స్వదేశీ యూరియాను లక్ష టన్నుల మేర కేటాయించడంలో కేంద్ర ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేసుకుంటూ రాష్ట్రానికి కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు ఎంతగానో సహకరించారు. పంటలకు అవసరం ఏర్పడిన సమయములో చొరవ చూపించి యూరియాను కేటాయించినందుకు రామ్మోహన్ నాయుడికి ఒక ప్రకటనలో అచ్చెన్నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాగా రైతులకు యూరియా ఎరువును సకాలంలో అందించేలా పంపిణీకి ఏర్పాట్లు చేయాల్సిందిగా రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ సంచాలకులు ఎస్ ఢిల్లీరావును మంత్రి అచ్చెన్నాయుడు ఆదేశించారు. తద్వారా వ్యాపారులు అధికధరలకు ధరలకు అమ్మటం, బ్లాక్ మార్కెటింగ్‌ను నిరోధించవచ్చని తెలిపారు.

# ఏపీ పర్యాటకం.. పెట్టుబడులకు అనుకూలం

- టూరిజానికి పరిశ్రమ హెూదా కల్పించిన తొలి రాష్ట్రం
- పెట్టుబడిదారులకు ప్రోత్సాహకాలు, రాయితీలు
- ప్రకృతి రమణీయ ప్రాంతాలకు రాష్ట్రం నెలవు
- ఏపీటీఏ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్‌లో మంత్రి కందుల దుర్గేష్

హైదరాబాద్ (చైతన్యరథం): ఏపీలో పర్యాటక, సినీ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, పర్యాటక అభివృద్ధిలో భాగంగా పీపీపీ విధానంలో ముందుకు వెళ్తున్నామని, ప్రతి పారిశ్రామిక వేత్త ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ పిలుపు ఇచ్చారు. హైదరాబాదులోని హైటెక్స్‌లో రెండు రోజులుగా జరుగుతున్న అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్(ఏపీటీఏ) కేటలిస్ట్ గ్లోబల్ బిజినెస్ కాన్ఫరెన్స్‌లో ఆదివారం మంత్రి కందుల దుర్గేష్ పాల్గొని వందలాదిగా తరలివచ్చిన పారిశ్రామికవేత్తలకు ఏపీ రాష్ట్ర నూతన టూరిజం పాలసీ 2024-29 వివరాలను వెల్లడించారు. ఏపీలో పెట్టుబడి పెట్టే పెట్టుబడిదారులకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తుందని వెల్లడించారు. ఏపీలో పర్యాటక రంగంలో పెట్టుబడులు పెట్టండి.. ప్రభుత్వంతో కలిసి ఆలోచనలు పంచుకోండి.. సరైన ప్రతిపాదనలతో వస్తే తగిన అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. త్వరితగతిన డీపీఆర్‌లు ఇస్తే, ఆచరణలో పెడదామని పారిశ్రామికవేత్తలకు మంత్రి దుర్గేష్ పిలుపునిచ్చారు. ఈ క్రమంలో ఏపీలో పర్యాటక, చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, తదితర అంశాలను వివరించారు. అంతేగాక ఏపీలో నూతన టూరిజం పాలసీ విధి విధానాలు, నూతన ఆవిష్కరణలను పారిశ్రామికవేత్తలకు మంత్రి దుర్గేష్ స్పష్టంగా వివరించారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన గత ఆరు నెలల్లో వివిధ రంగాల్లో పలు కీలక నిర్ణయాలు తీసుకుందని, ప్రత్యేకించి పర్యాటక రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందన్నారు.

### పెట్టుబడులపై రాయితీలు

గతేడాది సెప్టెంబర్ 27వ తేదీన ప్రపంచ పర్యాటక దినోత్సవ సందర్భంగా రాష్ట్ర పర్యాటక రంగానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిశ్రమ హెూదా కల్పించారని, ఇది పర్యాటక రంగ వృద్ధికి శుభ పరిణామం అని పేర్కొన్నారు. తద్వారా పరిశ్రమలకు ఇచ్చే అన్ని రాయితీలు పర్యాటక రంగంలో అమలు చేస్తూ అభివృద్ధి చేయాలని ఆలోచిస్తున్నామన్నారు. ఇప్పటికే సంబంధిత జీవోను విడుదల చేశామని గుర్తు చేశారు. ఏపీ ఆర్థిక పురోభివృద్ధి సాధించేలా, ఉపాధి అవకాశాలు కల్పించేలా, సాంస్కృతిక వైభవాన్ని కొనసాగించేలా పాలసీ రూపొందించామని వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా టూరిజం సెక్టార్‌కు పరిశ్రమ హెూదా కల్పించామని, దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇప్పటికే విజయవాడలో ఇన్వెస్టర్స్ సమ్మిట్ నిర్వహించామని, ద్వారా పారిశ్రామికవేత్తల అనుభవాలను, ప్రభుత్వ విధివిధానాలను పంచుకున్నామన్నారు.

### సుస్థిర అభివృద్ధి ధ్యేయం

రాష్ట్రంలో ఒకే తరహా పర్యాటక అభివృద్ధి కాకుండా అడ్వెంచర్, ఎకో, విలేజ్, వెల్ నెస్, అగ్రి, బీచ్, హెరిటేజ్, టెంపుల్ తో పాటు క్రూయిజ్, కల్చరల్ టూరిజం తరహా పర్యాటక విధానాలు అమలు చేయాలని భావిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. పర్యాటక ప్రాంతంలో పర్యాటకుడు ఐదు రోజులు ఉండే విధంగా టూరిజం సర్క్యూట్‌ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామన్న మంత్రి దుర్గేష్ బాధ్యతాయుతమైన పర్యాటకం, టూరిజంలో సుస్థిరమైన అభివృద్ధిని సాధించాలన్నది ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. రాష్ట్రంలో పర్యాటకులకు వసతి సామర్థ్యం పెంచే ప్రక్రియలో భాగంగా 50,000 హెూటల్ గదులను ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. విశాఖ పట్టణం, తిరుపతి, అరకు వ్యాలీ, రాజమండ్రి, అమరావతి, శ్రీశైలం, గండికోట ప్రాంతాల్లో యాంకర్ హబ్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 25కు పైగా థీమాటిక్ సర్క్యూట్‌లు.. అందులో 2 బుద్దిస్ట్ సర్క్యూట్ లు, 10 టెంపుల్ సర్క్యూట్ లు, 5 బీచ్ సర్క్యూట్ లు, 4 రివర్ క్రూయిజ్ సర్క్యూట్‌లు, 3 ఎకో టూరిజం సర్క్యూట్‌లు, 2 సీ క్రూయిజ్ సర్క్యూట్ లు, సీప్లేన్ సర్క్యూట్‌లు ఏర్పాటు చేయనున్నామని తెలిపారు. విశాఖపట్టణం, శాలిహుండం, తొట్లకొండ, బొజ్జన కొండ, అమరావతి స్థూపం, ఉండవల్లి గుహలు, నాగార్జున కొండ తదితర ప్రాంతాలను అభివృద్ధి చేయనున్నామని పేర్కొన్నారు.

### ప్రకృతి రమణీయతకు నెలవు

రాష్ట్రంలో విశాలమైన 974 కి.మీల సముద్రతీర ప్రాంతం, అద్భుతమైన ప్రకృతి రమణీయ ప్రదేశాలు ఉన్నాయని, ప్రత్యేకించి కోనసీమ, మారేడుమిల్లి లాంటి ప్రకృతి సౌందర్యంతో అలరారే చక్కటి ప్రదేశాలు ఉన్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ప్రసాద్, స్వదేశీ దర్శన్-2, శాస్కి పథకాల ద్వారా పర్యాటక అభివృద్ధి చేస్తున్నామని వివరించారు. స్వదేశీ దర్శన్ ద్వారా అఖండ గోదావరి, గండికోటను అభివృద్ధి చేస్తున్నామన్నారు. గోదావరి, కృష్ణా నది ప్రాంతాల్లో విహారయాత్రలకు అనుకూలమైన వాతావరణం సృష్టించడం, పర్యాటకులను ఆకర్షించేలా రివర్ క్రూయిజ్ సర్క్యూట్ ల అభివృద్ధి చేపడుతున్నామని చెప్పారు. అదేవిధంగా సినిమా రంగంలో పెట్టుబడులకు విస్తృత అవకాశాలు ఉన్నాయని, ఏపీలో స్టూడియోలు, డబ్బింగ్ థియేటర్లు, రీ రికార్డింగ్ థియేటర్ లు, తదితర మౌలిక వసతుల కల్పనకు ముందుకు రావాలని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు.

### దేశంలోనే ఏపీని అగ్రగామిగా నిలుపుదాం

గడిచిన 5 ఏళ్లలో ఏపీలో సరైన ప్రోత్సాహం, ప్రజల భాగస్వామ్యం లేక పర్యాటక అభివృద్ధి కుంటుపడిందని, గత ప్రభుత్వంలో లోపభూయిష్ట విధానాలు, రాజకీయ చిత్తశుద్ధి లేకపోవడంతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి జరగలేదని మంత్రి



దుర్గేష్ వివరించారు. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పర్యాటక రంగ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. సుస్పష్టమైన కార్యాచరణతో ముందుకు వస్తే దేశంలోనే ఏపీని పర్యాటక రంగంలో అగ్రగామిగా నిలిపేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఎన్నికల్లో కూటమి విజయానికి కారకులైన ప్రజలు స్థానిక నాయకులు, కార్యకర్తలతో పాటు పారిశ్రామికవేత్తలకు ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలకు ఉపయోగపడే ప్రభుత్వం వచ్చిందని సంక్షేమంతో పాటు అభివృద్ధి సమపాళ్లలో జరుగుతోందని వివరించారు.

ఏ రాష్ట్రంలో లేని ప్రకృతి వనరులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్నాయని, అద్భుతమైన లొకేషన్లు ఆంధ్రప్రదేశ్ సొంతమని.. పెట్టుబడిదారులు ఇది గమనించి హెూటళ్లు, రిసార్ట్‌లు ఇతర మౌలిక వసతులు ఏర్పాటు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. బొర్రా కేవ్స్, బెలూం కేవ్స్, సిద్ధవటం కోట, గండికోట, తదితర ప్రాంతాల ప్రత్యేకతలను మంత్రి వివరించారు. సమర్థవంతమైన పరిపాలనా దక్షుడిగా, గ్రేట్ విజనరీ ఆఫ్ ఇండియా గా పేరొందిన సీఎం చంద్రబాబు నాయుడు, పేదల కంట కన్నీరు తుడిచే లక్ష్యంతో రాజకీయాల్లోకి అడుగుపెట్టి ఆచరణలో చేసి చూపిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆపైన ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రంలో పర్యాటక అభివృద్ధి పరుగులు పెడుతుందని మంత్రి దుర్గేష్ ఆశాభావం వ్యక్తం చేశారు.

చైతన్యరథం

# వ్యాపారులకి అండగా ఉండి, వారి సమస్యలు పరిష్కరిస్తాం



- ఎంపీ కేశినేని శివనాథ్ ఉద్ఘాటన
- ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్‌గా డూండీ రాకేష్ ప్రమాణ స్వీకారం
- శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన ఎంపీ



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రం బాగుండాలంటే వ్యాపారస్తులు బాగుండాలి.. వ్యాపారస్తుల్లో ఎక్కువగా ఆర్యవైశ్యులే వున్నారు.. వారి సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో ఆదివారం ఆర్యవైశ్య సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ డూండీ రాకేష్ పదవీ బాధ్యతల స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీ కేశినేని శివనాథ్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఛైర్మన్‌గా డూండీ రాకేష్‌తో పాటు డైరెక్టర్‌గా ప్రమాణాస్వీకారం చేసిన ఏచూరి రాముకి ఎంపీ కేశినేని శివనాథ్ అభినందనలు తెలిపారు. ఛైర్మన్‌గా డూండీ ప్రమాణా స్వీకారం చేసిన అనంతరం ఎంపీ కేశినేని పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు తెలుగుదేశం పార్టీకి ఏకపక్షంగా మద్దతు ప్రకటించారన్నారు. ఈ విషయాన్ని ఎన్నికలకి ముందే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక సభల్లో చెప్పారని గుర్తు చేశారు. సామాజిక సేవలో ఆర్య వైశ్య సామాజిక వర్గం ముందుంటుందని కొనియాడారు. డూండీ రాకేష్ ప్రమాణ స్వీకారం కార్యక్రమం జాతిపిత గాంధీ మున్సిపల్ హైస్కూల్‌లో జరగటం ఆనందంగా వుందన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఆర్యవైశ్యులకి సమస్య అంటే డూండీ ముందు వుంటాడన్నారు. యువగళం సమయంలో యువనేత నారా లోకేష్‌కి తోడుగా పాదయాత్ర చేయటమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా వ్యాపారస్తుల సమస్యలపై పోరాటం చేసి జగన్ ఆరాచక పాలనకు వ్యతిరేకంగా డూండీ రాకేష్ ధైర్యంగా నిలబడి ఉద్యమాలు చేశాడన్నారు. ఇక విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని వ్యాపారస్తులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. వాటిలో పార్కింగ్ సమస్య ఒకటి..ఆ సమస్యను పరిష్కరించేందుకు కలెక్టర్, మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు ఎంపీ తెలిపారు. అలాగే పలు సమాజసేవ కార్యక్రమాలు చేపట్టే వాసవీ మహిళ క్లబ్ సభ్యులకి అభినందనలు తెలిపారు.

## పిన్నెల్లి ముఠా రౌడీ తురకా కిషోర్ అరెస్ట్



మాచర్ల (చైతన్యరథం): పల్నాడు జిల్లా మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రధాన అనుచరుడు తురకా కిశోర్‌ను ఏపీ పోలీసులు హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అధికారాన్ని అడ్డంపెట్టుకొని కిశోర్ అనేక అక్రమాలకు, దౌర్జన్యాలకు పాల్పడ్డాడు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో మాచర్ల నియోజకవర్గంలో పర్యటనకు వెళ్లిన టీడీపీ నేతలు బొండా ఉమామహేశ్వరరావు, బుద్దా వెంకన్నపై నడిరోడ్డుపైనే దాడికి పాల్పడ్డాడు. కారు అద్దాలు బద్దలు కొట్టి దాడికి పాల్పడ్డ ఘటనపై అప్పట్లో కేసు నమోదైనప్పటికీ పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. మరోవైపు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తురకా కిశోర్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. ఎన్నికల ఫలితాలు వచ్చిన రోజునే ఆయన కనిపించకుండా పోయారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోదరుడితో పాటు ఆయన కూడా పరారయ్యాడు. మాచర్లలో పిన్నెల్లి అటవిక రాజ్యానికి తురకా కిషోర్ సైన్యాధ్యక్షుడిలా ఉండేవారు. పిన్నెల్లి సోదరులకు నమ్మిన బంటుగా ఉండి.. వారు చేయమన్న ఘోరాలన్నీ చేసేవాడు. స్థానిక ఎన్నికలు జరుగుతున్న సమయంలో టీడీపీ వాళ్లు నామినేషన్లు వేయకుండా దౌర్జన్యం చేస్తూండటంతో పార్టీ తరపున బొండా ఉమ, బుద్దా వెంకన్న వెళ్లారు. వీళ్లిద్దరిపై పట్టణ నడిబొడ్డున కిషోర్ చేసిన దాడి దృశ్యాలు సంచలనంగా మారాయి. మాచర్ల మున్సిపాలిటీని ఏకగ్రీవం చేసుకుని తర్వాత కొంత కాలం మున్సిపల్ ఛైర్మన్ పదవి కూడా నిర్వహించాడు. వైసీపీ ప్రభుత్వ హయాంలో అక్రమాలకు పాల్పడిన అతడిపై చర్యలు తీసుకోవాలని టీడీపీ నేతలు చేసిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి గాలింపు చర్యలు నేపట్టారు. అతడు హైదరాబాద్‌లో ఉన్నట్లు తెలుసుకొని వెళ్లి అరెస్ట్ చేశారు.

### ఎన్‌కౌంటర్ చేసినా తప్పులేదు: బుద్దా

తురక కిషోర్ అరెస్ట్‌పై టీడీపీ నేత బుద్ధా వెంకన్న స్పందించారు. మాచర్ల మాజీ మున్సిపల్ ఛైర్మన్ తురకా కిషోర్‌ను ఎన్‌కౌంటర్ చేసినా తప్పులేదని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఇలాంటి ఆకు రౌడీలు సమాజానికి హానికరం. ఛైర్మన్ పదవి ఆశ చూపించి తురకా కిషోర్‌ను పిన్నెల్లి రామకృష్ణారెడ్డి మా పైకి వదిలాడు. తురకా కిషోర్ దాడి నుంచి మేం తృటిలో తప్పించుకున్నామని పేర్కొన్నారు.

## హిందూ దేవాలయాలకు స్వయం ప్రతిపత్తి

- వీహెచ్‌పీ హైందవ శంఖారావం సభ డిమాండ్
- పలు అంశాలతో డిక్లరేషన్ ఆమోదం



విజయవాడ (చైతన్యరథం): హిందూ ఆలయాలకు పూర్తి స్వయం ప్రతిపత్తి ఇస్తూ చట్టసవరణ చేయాలని విశ్వ హిందూ పరిషత్ (వీహెచ్‌పీ) డిమాండ్ చేసింది. కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని కేసరపల్లిలో ఆదివారం వీహెచ్‌పీ ఆధ్వర్యంలో హైందవ శంఖారావం సభ జరిగింది. ఈ సభకు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున ప్రజలతో పాటు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ పురందేశ్వరి, చినజీయర్ స్వామి, గణపతి సచ్చిదానంద స్వామి, తదితర హిందూ ధార్మిక, ఆధ్యాత్మిక సేవా సంఘాల ప్రతినిధులు, పీఠాధిపతులు హాజరయ్యారు. ఈ సభలో ఆమోదించిన డిక్లరేషన్‌ను చినజీయర్ స్వామి ప్రకటించారు.

డిక్లరేషన్‌లోని అంశాలు...ఆలయాలకు పూర్తి స్వయంప్రతిపత్తి ఇస్తూ చట్ట సవరణ చేయాలి. హిందూ దేవాలయాల ఆస్తులు, వ్యవస్థలపై దాడులు అరికట్టాలి. చట్టవిరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వినాయకచవితి, దసరా వంటి ముఖ్య పండుగల సమయంలో ఆంక్షలు విధించడం తగదు. దేవాలయాల్లో పూజలు, ప్రసాదాలు, కైంకర్యాలు భక్తిశ్రద్ధలతో చేయాలి. హిందూ దేవాలయాల్లో పనిచేస్తున్న అన్యమత ఉద్యోగులను వెంటనే తొలగించాలి. హిందూ ధర్మం పాటించే వారినే ట్రస్టు బోర్డుల్లో సభ్యులుగా నియమించాలి. ట్రస్టు బోర్డుల్లో రాజకీయేతర ధార్మిక వ్యక్తులకు స్థానం కల్పించాలి. హిందూ దేవాలయాలకు సంబంధించిన ఆస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలి. ఇప్పటికే అన్యాక్రాంతమైన ఆస్తులను తిరిగి స్వాధీనం చేసుకుని ఆయా ఆలయాలకు అప్పగించాలి. దేవాలయాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ధార్మిక కార్యక్రమాలకే వినియోగించాలి. దేవస్థానాల ద్వారా వచ్చే ఆదాయాన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు మళ్లించకూడదు.

## మేధో వలస బాధ కలిగిస్తోంది



- మహోన్నతులకు జన్మనిచ్చిన కృష్ణా జిల్లా
- ఆంధ్రాబ్యాంకు కనుమరుగు బాధాకరం
- పునరుజ్జీవనానికి కృషి జరగాలి
- సంక్రాంతి సంబరాల్లో వక్తల పిలుపు

విజయవాడ (చైతన్యరథం): తెలగుతల్లి గర్వించ దగిన ముద్దుబిడ్డలనిచ్చిన కృష్ణా జిల్లా నుండి మేధో వలస బాధ కలిగిస్తోందని పలువురు వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అన్ని వర్గాల ప్రముఖులు అప్రమత్తం కావాలన్నారు. భోగరాజు పట్టాభిసీతారామయ్య స్థాపించిన ఆంధ్రాబ్యాంకు మూతపడితే స్పందన లేకపోవడం జిల్లా ఉనికికే సవాలుగా నిలుస్తోందన్నారు. సాంస్కృతిక పునరుజ్జీవనానికి కృషి జరగాలన్నారు. విజయవాడ శివారులోని గంగూరులో ఆదివారం కమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు, విజయవాడ పశ్చిమ ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, సుజనా చౌదరి, రాష్ట్ర ప్రభుత్వ ఇరిగేషన్ సలహాదారుడు కన్నయ్యనాయుడు, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, తదితర పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బోడే మాట్లాడుతూ ఏ సామాజికవర్గమైనా సమాజహితం కోరుకుంటేనే పదికాలాలపాటు వర్థిల్లుతుందని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్ పేర్కొన్నారు. కమ్మ సేవా సమితి సామాజిక బాధ్యతతో పేదవారికి చేదోడుగా నిలుస్తోందని వివరించారు.

ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ఇతర కులాలను ఎవరూ కించ పరచవద్దని సూచించారు. అన్ని కులాల అభివృద్ధికి కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఓ ఇంజినీర్, పారిశ్రామికవేత్తగా తాను ఎప్పుడూ కులం చూడనన్నారు. సామర్థ్యం ఆధారంగా తాను ఉద్యోగులను నియమించి ప్రోత్సహించానని గుర్తు చేశారు.

ఏబీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణా జిల్లా అనేక మంది ప్రముఖులకు పుట్టినిల్లుగా ఉందని గుర్తు చేశారు. ఎన్టీఆర్, రామోజీరావు, ఘంటసాల, విశ్వనాథ సత్యనారాయణ, కాకాని వెంకటరత్నం సహా అనేక మంది ప్రముఖులకు ఈ కృష్ణా జిల్లానే పుట్టినిల్లు అని వివరించారు. ఇలాంటి ప్రాంతం నుండి మేధో వలస పెరగడం బాధ కలిగిస్తోందన్నారు. కమ్మ సామాజిక వర్గంలో చాలా మంది పేదరికంలో ఉన్నారని, ఆయా కుటుంబాలను అన్ని విధాలా సహకరించి ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వారిని ప్రోత్సహిస్తే మన పిల్లల్లో మరో సత్య నాదేళ్ల, ఎన్టీఆర్‌లను చూడవచ్చునని ఏబీ వెంకటేశ్వరరావు అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వ జలవనరుల శాఖ సలహాదారు కన్నయ్యనాయుడు మాట్లాడుతూ తనకు ఫారిన్ ఆఫర్లు వచ్చినా వాటిని సైతం వదులుకున్నానని తెలిపారు. దేశంలో రైతుల కోసం పని చేస్తున్నానని స్పష్టం చేశారు. అందులో భాగంగా పలు రాష్ట్రంలో సాగు నీటి ప్రాజెక్టుల గేట్లు ఏర్పాటు చేస్తూ.. రైతులకు సేవలందిస్తున్నానని వివరించారు. తెలుగు రాష్ట్రంలో నాటి సీఎం ఎన్టీఆర్.. తనకు 1984లో శ్రీశైలం గేట్లు ఏర్పాటు చేసేందుకు అవకాశమిచ్చారన్నారు. అలాగే 2009, అక్టోబర్‌లో శ్రీశైలం డ్యాం ప్రమాదకర పరిస్థితిలో ఉన్న సమయంలో సైతం తాను ధైర్యంగా వెళ్లి డ్యాం గేట్లు ఎత్తి ప్రజలను రక్షించానని గుర్తు చేశారు. తుంగభద్రలో గేట్లు కొట్టుకుపోతే వాటిని సైతం విజయవంతంగా అమర్చానని తెలిపారు. ఇటీవల ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లు విరిగిపోతే వేగంగా మరమ్మతులు చేశానని.. ఆ సమయంలో తాము గేట్లు ఏర్పాటు చేయడం వల్లే 40 వేల రైతు కుటుంబాలు సంక్రాంతి చేసుకుంటున్నాయన్నారు. ప్రకాశం బ్యారేజీ వద్ద గేట్లు దెబ్బ తిన్నప్పుడు సీఎం చంద్రబాబు తనకు ఫోన్ చేశారని గుర్తు చేశారు. ఆ వెంటనే వచ్చి వేగంగా గేట్ల మరమ్మతులు చేసి రైతులు నష్ట పోకుండా కాపాడానన్నారు. ఎవరైనా ఆకలితో ఉంటే అన్నం పెట్టకుండా వదల వద్దన్ని సూచించారు. రైతన్నల వల్లే పేదరికం నిర్మూలన అవుతుందని ఆయన స్పష్టం చేశారు. పోలవరం సకాలంలో పూర్తి చేస్తే రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందని చెప్పారు.

ఈ సంక్రాంతి సంబరాల్లో భాగంగా.. మహిళలకు, యువతకు, పిల్లలకు పలు పోటీలతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.





# విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

◆సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి ఉద్బోధ

◆పారిశుద్ధ్య లేమి పట్ల మంత్రి అసంతృప్తి

విశాఖపట్నం (చైతన్యరథం): విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయ స్వామి అన్నారు. విశాఖపట్నంలోని శ్రీకృష్ణాపురం అంబేద్కర్ గురుకుల పాఠశాలలో పారిశుద్ధ్య లేమి పట్ల మంత్రి మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆదివారం మంత్రి గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని మరుగుదొడ్లు, పరిసరాలు పరిశీలించి, పారిశుద్ధ్య నిర్వహణ లేమి పట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపాల్‌పై చర్యలకు మంత్రి ఆదేశించారు. విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత ఆవశ్యకతను విద్యార్థులకు మంత్రి వివరించారు. విద్యార్థులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని, కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.




# సంస్కృతి..సంప్రదాయాన్ని గౌరవించుకోవాలి

◆ ఎమ్మెల్యే శంకర్

◆ఉత్సాహంగా ముగ్గుల పోటీలు

ముఖ్య అతిథిగా హాజరైన శ్రీకాకుళం ఎమ్మెల్యే దంపతులు

శ్రీకాకుళం *(చైతన్యరథం)* : సంక్రాంతి పండుగ నేపథ్యంలో ప్రతి ఏడాది నిర్వహించే ఆంధ్రజ్యోతి ఏబీఎన్ ఆధ్వర్యంలో జరిగే ముత్యాల ముగ్గుల పోటీలు శనివారం శ్రీకాకుళంలో ఏడు రోడ్ల జంక్షన్ వద్ద ఎన్టీఆర్ ఎంహెచ్ స్కూల్ మైదానంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, తెలుగు మహిళా అధ్యక్షురాలు గొండు స్వాతి శంకర్ హాజరయ్యారు. అలాగే ఈ ముత్యాలముగ్గులు పోటీలకు స్పాన్సర్‌గా మీనాక్షి హాస్పిటల్ అధినేత శ్రీకాకుళం ఎమ్మెల్యే సోదరుడు డాక్టర్ గొండు గంగాధర్, డాక్టర్ సిహెచ్ హరిత వ్యవహరించారు. ఈ ముగ్గులు పోటీలకు జిల్లావ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి మహిళలు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆకర్షణీయమైన రంగులను వేశారు. ఇందులో ముగ్గరిని ఎంపిక చేసి ప్రథమ విజేత పత్తి జ్యోతి రూ. 6 వేలు, ద్వితీయ విజేత ఆశా ప్రవీణ్ రూ. 4 వేలు, తృతీయ విజేత నౌగాపు భవాని రూ. 3 వేలు... ఇలా నగదు పురస్కారాలను ఎమ్మెల్యే దంపతులు విజేతలకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాకుళం ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ "సంస్కృతి సంప్రదాయాలను పాటిస్తూ ఇప్పటికీ ముగ్గులు పట్ల మక్కువ చూపుతున్న మహిళలకు అభినందనీయం అని వెల్లడించారు. ఉత్సాహంగా విద్యార్థులు సైతం పాల్గొనడం శుభపరిణామం అని... ప్రతి సంవత్సరం ఆంధ్రజ్యోతి ఏబీఎన్ చేస్తున్న ఇటువంటి కార్యక్రమాల్లో తాము సైతం పాల్గొనడం ఆనందకరమని ఎమ్మెల్యే చెప్పారు. తన సోదరుడు డాక్టర్ గుండు గంగాధర్ ఇటువంటి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి సహకారాన్ని అందించడం గొప్ప విషయమని కొనియాడారు. అలారే పోటీల్లో పాల్గొన్న మరో 10 మందిని ఎంపిక చేసి వారికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ఇక పోటీల్లో పాల్గొన్న ప్రతి మహిళకు చిరు బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం ఆంధ్రజ్యోతి యూనిట్ బ్రాంచ్ మేనేజర్ సోమశేఖర్, టీఎన్ఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు రెడ్డి గిరిజా శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా కిల్లం శెట్టి ధనలక్ష్మి, మణిశర్మ, అంబటి లక్ష్మీరాజ్యం, కోరాడ పద్మావతి, బరాటం పద్మజా తదితరులు వ్యవహరించారు.





# బాధితులకు అండగా సీఎం సహాయనిధి

◆ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

లక్కవరపుకోట/శృంగవరపుకోట *(చైతన్యరథం)* : అనారోగ్యంతో బాధపడుతూ కార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని ఎస్.కోట శాసనసభ్యులు కోళ్ల లలిత కుమారి అన్నారు. ఆదివారం లక్కవరపుకోటలోని తన క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి రూ. 1,41,616/- ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును పంపిణీ చేశారు. కొత్తవలస మండలం వీరభద్రపురం గ్రామానికి చెందిన ఇటీకర్లపల్లి కనకమహాలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందిన కారణంగా వారి భర్త అయినటివంటి ఇటికర్లపల్లి శంకరరావు పేరు మీద రూ. 1,41,616/- చెక్కును బాధిత కుటుంబ సభ్యులుకి ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వైద్యశాలలో కూడా కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తుందని మెరుగైన వైద్య నిమిత్తం వివిధ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందిన బాధితులకు వారు చెల్లించిన నగదు రసీదులను ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకుంటే విచారించిన అనంతరం క్షతగాత్రులకు ముఖ్యమంత్రి సహాయ నిధిని కూటమి ప్రభుత్వం అందిస్తుంది అన్నారు. ప్రతి ఒక్కరి ఆరోగ్యాన్ని పరిరక్షించడంతోపాటు మెరుగైన సమాజాన్ని అందించాలనే ఆలోచన విధానంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని ఆయన సేవలు రాష్ట్రానికి ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎస్.కోట శాసనసభ్యురాలు కోళ్ల లలిత కుమారికి బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ పొట్నూరు వెంకటరత్నజి, గొంప దుర్గా ఉమేష్, వీరభద్రపురం ఎంపీటీసీ బొబ్బిలి సత్యనారాయణ,గనివాడ సోంబాబు, ఎలమంచిలి శ్రీను ప్రసాద్,నామగిరి నరేంద్ర, సిరిమళ్ళ పైడిరాజు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాజవంశీయుల ఇలవేల్పునకు

# ఘనంగా పూలంగి సేవ

శ్రీకాకుళం *(చైతన్యరథం)* : బొబ్బిలి రాజవంశీయుల ఇలవేల్పు, బొబ్బిలి ప్రాంత రక్షకులు శ్రీ రుక్మిణీ సత్యభామా సమేత వేణుగోపాల స్వామి వారికి ప్రతియేటా ఎంతో వైభవంగా నిర్వహించే "పూలంగిసేవ" సోమవారం నిర్వహిస్తారు.



శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామివారి మంగళా శాసనాలతో ఆలయ అర్చక పరివారం నిర్ణయం మేరకు సేవ జరుగుతుంది. అందుకు కావలసిన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. బేడా సేవా, తిరుప్పావై ఘోష్టి పూర్తయ్యే సరికి దాదాపు గం 09:00 అవుతుందని, స్వామివారి దర్శనానికి వచ్చే భక్తులు ఉదయం గం 09:00 తరువాత రావలసినదిగా కోరారు. ఉ 09:00 నుంచి మధ్యాహ్నం 01:30 వరకు మళ్లీ సా 04:30 నుంచి రాత్రి 09:30 వరకు దర్శనం చేసుకోవచ్చునని తెలిపారు. అలాగే, సాయంత్రం నుండి సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేస్తున్నాము, ఔత్సాహికులు ఎవరైనా ఉంటే పాల్గొనవచ్చున్నారు. "పూలంగిసేవ" జరిపిన మరుసటిరోజు మంగళవారం 108 పూల బుట్టలతో "పుష్పయాగం" నిర్వహిస్తారు. ఈ సేవా కార్యక్రమంలో భక్తులంతా పాల్గొని శ్రీ వేణుగోపాల స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరుతున్నాము.

# ప్రాపర్టీ షో ప్రారంభం

◆ పాల్గొన్న ప్రముఖులు

విజయనగరం, *(చైతన్యరథం)* : విజయనగరంలో రింగురోడ్డు వద్దగల ప్యారడైజ్ కన్వెన్షన్ హాలులో క్రెడాయ్ ఆధ్వర్యంలో జరగనున్న ప్రోపర్టీషోను ప్రారంభించినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు. గృహనిర్మాణాలు చేపట్టేవారు, స్థలాలు కావల్సిన, నిర్మాణాలు చేయలదలిచిన వారు ప్రోపర్టీషోలో పాల్గొన్నారు. ఇక్కడ గృహా నిర్మాణ రంగానికి అవసరమైన సుమారు 100 రకాల స్టాళ్లు, ఇంటీరియల్ డెకరేషన్స్, లిఫ్టు, ఆటోమొబైల్స్, వీఎంఆర్డీఏ ప్లాట్స్, డూప్లెక్స్ విల్లాస్, జనరేటర్స్, సోలార్ ఎనర్జీకి సంబందించిన స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ ప్రతినిధులు తెలియజేశారు. ప్రముఖ కంపెనీలకు చెందిన ప్రతినిధులు అందుబాటులో ఉండి, సలహాలు సూచనలు అందిస్తున్నట్లు, ఇదే కాకుండా మూడురోజుల పాటు విశాఖ అపోలో ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్యశిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు సదరు నిర్వాహకులు తెలియజేశారు.









## ఉత్సాహంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): స్థానిక 6వ డివిజన్‌లో సంక్రాంతి సందర్భంగా రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం సంక్రాంతి ముగ్గుల పోటీలు ఉత్సాహంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయన మహిళలు వేసిన ముగ్గులను చూశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా మహిళలు, యువతులను ఉత్సాహపరచాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది తాము ఈ ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల్లో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విజేతలకు ఈనెల 11వ తేదీన పుష్కరాల రేవు వద్ద నిర్వహించే సంక్రాంతి సంబరాల్లో బహుమతులు అందచేస్తామన్నారు. అనంతరం పోటీల్లో పాల్గొన్న ప్రతిఒక్కరికీ ప్రోత్సాహక బహుతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.







రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలో సంకీర్తన ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారి స్వర్ణ దారా ఐకానిక్ సిటీ లేఔట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, టీడీపీ వైద్య విభాగ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంట్ల రవిరామ్ కిరణ్

## ఆటో కార్మికులకు టీడీపీ నేత ఆత్మీయ విందు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): సార్వత్రిక ఎన్నికలలో టీడీపీ విజయానికి సహకరించిన బొమ్మూరు ఆటో కార్మికులకు ఆదివారం రాజమహేంద్రవరం రూరల్ మండల టీడీపీ అధ్యక్షులు మత్సేటి శివ సత్యప్రసాద్ ఆత్మీయ విందు ఏర్పాటు చేశారు. అనంతరం ఆటో నాయకులు మత్సేటి ప్రసాద్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కామిని ప్రసాద్ చౌదరి, బీమరశెట్టి రమేష్, కంటిపూడి బాబీ, నడిగట్ల కామేష్, ఆటో నాయకులు, పితాని రాజు, రాయుడు సునీల్, పలివెల శ్రీనివాస్, బాలు, యేసు, పిల్లా యేసు, వెంకన్న, నాగు, జాడా శ్రీను, మట్టా బ్రదర్స్, వీరన్న, యర్రా శ్యాం, చుట్టూరి రమణ, సాంబారి సతీష్ తదితరులు పాల్గొన్నారు.









## సంక్రాంతికి ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

కాకినాడ (చైతన్యరథం) : సంక్రాంతి సందర్భంగా కాకినాడ జిల్లా నుంచి ప్రత్యేక బస్సులు నడపడానికి ఆర్టీసీ అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఈనెల 8 నుంచి 13వ తేదీ వరకు దూర ప్రాంతాలకు బస్సులను సిద్ధం చేస్తున్నామని జిల్లా ప్రజా రవాణాధికారి ఎం.శ్రీనివాసరావు తెలిపారు. హైదరాబాద్ నుంచి తెలుగు రాష్ట్రాలకు సంక్రాంతి పండుగ సందర్భంగా వచ్చే ప్రయాణికులను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ నుంచి కాకినాడ జిల్లాకు 66 బస్సులు నడిపేందుకు ఆర్టీసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. వీటిలో హైదరాబాద్ నుంచి కాకినాడ డిపోకు 34 బస్సులు, హైదరాబాద్ నుంచి పార్వతీపురం ఒక బస్సు, హైదరాబాద్ నుంచి తుని డిపోకు 18 బస్సులు, హైదరాబాద్ నుంచి ఏలేశ్వరం డిపోకు 13 బస్సులు సంక్రాంతి పండుగ సందర్భంగా తిప్పనున్నారు. డిమాండ్‌ను బట్టి బస్సుల సంఖ్య పెంచేందుకు సిద్ధంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. అలాగే ఇతర జిల్లాలకు కూడా బస్సులు నడిపేందుకు ఏర్పాటు చేశారు. కాకినాడ నుంచి విశాఖపట్నం 10 బస్సులు, కాకినాడ నుంచి పలాస ఒక బస్సు, కాకినాడ నుంచి శ్రీకాకుళం మూడు బస్సులు, కాకినాడ నుంచి విజయనగరం మూడు బస్సులు కాకుండా రద్దీ బట్టి బస్సులు ఏర్పాటుచేయనున్నారు.

## టీడీపీ హయాంలోనే గీత కులాలకు మేలు

- శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు స్పష్టీకరణ
- కడపలో ఈడిగ, గౌడ, శెట్టిబలిజ, శ్రీశయన, యాత కులాల సమావేశం

కడప (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ హయాంలోనే గీత కులాలకు ఎంతగానో మేలు జరిగిందని శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు అన్నారు. కడపలో ఆదివారం ఈడిగ, గౌడ, శెట్టిబలిజ, శ్రీశయన, యాత కులాల సమావేశం ఎర్రముక్కపల్లిలో విశ్వేశ్వరయ్య భవన్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గీతకు చెందిన ఐదు కులాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన గౌతు లచ్చన్న సేవలను కొనియాడారు. ఆయన ఆశయ సాధనలో మన గీత కులాల వారంతా నడవాలని కోరారు. ఆలాగే గీత కులాలు ఎప్పుడూ తెలుగుదేశం పార్టీతోనే ఉండాలని అన్నారు. ఎందుకంటే గతంలో ఎన్ని పార్టీలు అధికారంలోకి వచ్చినా కేవలం టీడీపీ అధికారంలోకి వచ్చినప్పుడు మాత్రమే గీత కులాలకు మేలు జరిగిందన్నారు. మద్యం షాపుల్లో పది శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్‌లకు చెందుతుందన్నారు. ఈ విషయమై గీత కులాలు అందరి తరపున సభా వేదికపై టీడీపీ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఈడిగలను ఎప్పుడూ గుర్తించలేదని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ఈడిగలను రాజకీయంగా ప్రోత్సాహించేందుకు కె.ఈ. శ్యామ్ బాబుకి ఎమ్మెల్యే సీటు ఇవ్వడంతో పాటు టీటీడీ బోర్డు సభ్యుడిని కూడా చేశారన్నారు. ఈ సమావేశానికి ముందుగా పోలిట్ బ్యూరో సభ్యులు రెడప్ప శ్రీనివాసులురెడ్డి, కడప ఎమ్మెల్యే రెడప్పగారి మాధవి రెడ్డిలను కుడుపూడి సత్తిబాబు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. కడప జిల్లా ఈడిగ సంఘం అధ్యక్షులు రవి శంకర్ గౌడ్ సభా అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ అనంతపురం ఈడిగ సాధికార కమిటీ డైరెక్టర్ గోపాల్ గౌడ్, ఒంటిమిట్ట మాజీ సర్పంచ్ నర్సయ్య గౌడ్, మురళీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజారోగ్యానికే పెద్దపీట

- ఇకపై ఇరవై రోజులకొక ఉచిత వైద్యశిబిరం
- ఎంపి కేశినేని శివనాథ్ స్పష్టీకరణ
- ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసిన కేశినేని ఫౌండేషన్
- భారీ సంఖ్యలో హాజరైన ప్రజలు



విజయవాడ (చైతన్యరథం) : పశ్చిమ నియోజకవర్గంలో పేద, మధ్యతరగతి ప్రజలు ఎక్కువగా వున్నారని, చాలామంది చిన్న చిన్న ఆరోగ్య సమస్యల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో వారు ఆరోగ్యపరంగా పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే వారి ఆరోగ్యాన్ని మెరుగుపర్చేందుకు ప్రతి ఇరవై రోజులకొకసారి ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయనున్నట్లు ఎంపి శివనాథ్ తెలిపారు. ప్రజల ఆరోగ్య ప్రమాణాలతో పాటు జీవన ప్రమాణాలు కూడా పెంచే దిశగా కృషి చేస్తున్నట్లు చెప్పారు. ప్రజారోగ్యానికే పెద్దపీట వేస్తామన్నారు.

కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కొత్తపేటలోని కెబిఎన్ కళాశాల ఆవరణలో ఆదివారం ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ మెడికల్ క్యాంప్‌ను ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే సుజనా చౌదరి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మెడికల్ క్యాంప్‌లో ఏర్పాటు చేసిన ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, గైనకాలజిస్ట్ , వెరికోస్ వెయిన్స్ విభాగాల్లో ప్రజలకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అలాగే బాధితులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

ఈ ఉచిత వైద్యశిబిరానికి వైద్య పరీక్షల కోసం మొత్తంగా 3 వేల మందికి పైగా ప్రజలు హాజరయ్యారు. జనరల్ మెడిసిన్ విభాగంలో పరీక్షలు కోసం 500 మంది, కంటి పరీక్షలు 750 మంది, వెరికోస్ వెయిన్స్ సమస్యతో 1250 మంది, ఆర్థోపెడిక్స్ 250విభాగంలో మంది , గైనకాలజిస్ట్ విభాగానికి 350 మంది పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గంలో వెరికోస్ వెయిన్స్ అనే సమస్యతో ప్రజలు ఎక్కువగా ఇబ్బంది పడుతున్నారని, ఈ సమస్య నుంచి ప్రజలకు కాపాడేందుకే ఈ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంలో ప్రతి డివిజన్‌లో ఎమ్మెల్యే సుజనా చౌదరి మెడికల్ క్యాంప్‌లు నిర్వహించారని కొనియాడారు. కేశినేని ఫౌండేషన్ ద్వారా ఏర్పాటు చేసిన ఈ ఉచిత మెడికల్ క్యాంప్‌లో వెరికోస్ వెయిన్స్ బాధితులకు ఉచితంగా మందులు ఇవ్వటమే కాకుండా అవసరమైన వారికీ ఆపరేషన్స్ కూడా ఉచితంగా చేయించనున్నట్లు చెప్పారు. అలాగే హీల్ అనే స్వచ్ఛంధ సంస్థతో కలిసి రోడ్డు ప్రమాదాల్లో కాళ్లు, చేతులు కోల్పోయిన వారికి కృతిమ అవయవాలు ఉచితంగా అందించే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రథమ కర్తవ్యంగా ఎన్డీయే కూటమి ప్రభుత్వం పనిచేస్తున్నట్లు తెలిపారు.

### నగరాభివృద్ధిపై దృష్టి

ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి నిరంతరం తాము నగర అభివృద్ధిపైనే దృష్టిసారించినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సెంట్రల్, పశ్చిమ నియోజకవర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారని తెలిపారు. కొండ ప్రాంతమైన పశ్చిమ నియోజకవర్గంలో తాగునీటి సమస్య, స్ట్రామ్ వాటర్, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో విజయవాడ నగరం మొత్తానికి కావాల్సిన మౌలిక వసతులకు సంబంధించిన నిధులు కేటాయింపు జరగనున్నట్లు తెలిపారు.

అలాగే నగరంలోని రోడ్లతో పాటు ఇతర మౌలిక వసతులు మెరుగుపర్చటానికి కలెక్టర్ లక్ష్మీశ, మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రతో కలిసి ఒక ప్రణాళిక ప్రకారం ప్రతి రోడ్డు సందర్శిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గంలోని ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు కూడా ఆలోచనలు చేస్తున్నట్లు చెప్పారు. విజయవాడ సిటీని గ్రీన్ సిటిగా మార్చటంతో పాటు, నగరాన్ని మరింత అందంగా తయారు చేసేందుకు అవసరమైనచోట్ల రోడ్ల వెడల్పు చేయటం, జంక్షన్ ప్రాంతాల్లో సర్కిల్స్ నిర్మించి ఫౌంటెన్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విజయవాడ నగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా తయారు చేయనున్నట్లు ప్రకటించారు.

కార్యక్రమానికి సహకరించిన ఎన్టీఆర్ ట్రస్ట్, గో హాస్పిటల్స్, శంకర్ ఐ హాస్పటల్, కెబిఎన్ కళాశాల యాజమాన్యానికి ఎంపి కేశినేని శివనాథ్ ధన్యవాదాలు తెలిపారు.

అనంతరం ఎమ్మెల్యే సుజనా చౌదరి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలనే సంకల్పంతో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నామన్నారు. నిరుపేద రోగులకు వైద్య ఖర్చుల భారం పడకుండా కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని ఉచితంగా అందజేస్తున్న ఎంపీ కేశినేని శివనాథ్‌ను గో వ్యాస్కులర్ హాస్పిటల్ వారిని అభినందించారు. అన్ని ప్రాంతాల్లో ఉచిత మెగా మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేయాలని ఎంపీ కేసినేని శివనాథ్‌ను ఎమ్మెల్యే సుజనా కోరారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కె.నాగుల్ మీరా, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహ మ్మద్ ఫతావుల్లా, ఎపి బిల్డింగ్ అదర్ కన్స్ట్రక్షన్ అడ్వైజరి కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, టి.ఎన్.టి.యు.సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు పర్చూరి ప్రసాద్, టిడిపి రాష్ట్ర తెలుగు మహిళా ఉపాధ్యక్షురాలు షేక్ ఆశ, తెలుగు యువత అధ్యక్షులు కాంద్రేగుల రవీంద్ర, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, జిల్లా వాణిజ్య విభాగ నాయకులు సోలంకి రాజు, 52వ డివిజన్ కార్పొరేటర్ ఉమ్మడి చంటి, 54వ డివిజన్ కార్పొరేటర్ హర్షద్, టీడీపీ నాయకులు మైలవరపు దుర్గారావు, మైలవరపు కృష్ణ, డివిజన్ అధ్యక్షులు కొప్పుల గంగాధరరెడ్డి, కుంచం దుర్గారావు, బడుగు వెంకన్న, జాహీద్, తాజుద్దీన్, అన్సార్, పేరాబత్తుల రమణ, డి.ప్రభుదాసులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

- ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పిలుపు

విజయవాడ (చైతన్యరథం): దార్ ఇ అర్కం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆదివారం సెంట్రల్ నియోజకవర్గంలోని 25వ డివిజన్ అరండల్ పేట వీఎంసీ ఉర్దూ ప్రైమరీ స్కూల్‌లో డేర్ ఆరోమ్ మొఘల్రాజపురం విజయవాడ దార్ ఇ అర్కం ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెలే బొండా ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ దార్ ఇ అర్కం ఫౌండేషన్ వివిధ స్థాయిలలో విద్య, విద్యార్థులకు అధునాతన సౌకర్యాలు అందిస్తున్నదని తెలిపారు. ఉచిత మెగా మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు వివిధ పరీక్షలు అనుభవజ్ఞులైన వైద్య నిపుణులచే నిర్వహించి వివిధ సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచిత మందులు కూడా అందిస్తున్నదని తెలిపారు. నియోజకవర్గ పరిసర ప్రాంత ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని బొండా ఉమ కోరారు.







## పేదల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కృషి

- విజయవాడ ఎమ్మెల్యే గద్దె రామమోహన్
- సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

విజయవాడ (చైతన్యరథం):రాష్ట్రంలోని పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే గద్దె రామ మోహన్ అన్నారు. ఆదివారం ఉదయం తూర్పు నియోజకవర్గ శాసనసభ్యుని కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను, ఎల్ఓసీలను ఎమ్మెల్యే అందచేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె రామమోహన్ మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో వైద్య చికిత్సలు చేయించుకున్న పేదలు అప్పులపాలు కాకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య చికిత్సలకు అయిన నగదును సీఎంఆర్ఎఫ్ ద్వారా నిధులను మంజూరు చేస్తున్నారని చెప్పారు. 1995లో నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయినప్పటి నుంచి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలకు ఆరోగ్య సేవలకు అయిన ఖర్చులను అందజేస్తున్నారని అన్నారు. ప్రతివారం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు లక్షల రూపాయలను అందజేస్తున్నామని ఎమ్మెల్యే చెప్పారు. ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది చాలా గొప్ప కార్యక్రమం అని అన్నారు. పేదలు అత్యవసరంగా వైద్య సేవల కోసం అధిక వడ్డీలకు తెచ్చి వైద్య చికిత్సలను చేయించుకుంటారని, అలాంటివారు అప్పులపాలు కాకుండా వారిని కాపాడేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతగానో ఉపయోగపడుతోందని చెప్పారు. పేదరికం నుంచి ప్రజలను కాపాడడానికి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కృషి చేస్తోందని అన్నారు. ఆ విధంగానే ఇప్పటివరకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూనే ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా సహాయాన్ని అందిస్తున్నామని అన్నారు. పేదరికం నుంచి పేదలను బయటకు తీసుకు వచ్చేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్లు పొట్లూరి సాయిబాబు, ముమ్మనేని ప్రసాద్, శాయన బుజ్జి, గాదిరెడ్డి అమ్ములు, తుమ్మల శేషుబాబు, చలసాని రమణ పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధిపై దృష్టి

- ఎంఎల్ఏ ప్రత్తిపాటి స్పష్టీకరణ

చిలకలూరిపేట (చైతన్యరథం): కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధిపై దృష్టిసారించామని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. రోడ్లు.. డ్రైనేజ్‌లు.. కమ్యూనిటీ భవనాలు, తాగునీటి సౌకర్యంతో పాటు అన్నిరకాల వసతులతో రాష్ట్రంలోని గ్రామాలన్నీ కళకళలాడాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పమని పుల్లారావు తెలిపారు. ఆదివారం ఆయన నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి నియోజకవర్గంలోని బొప్పూడి గ్రామంలో 35.23 లక్షల రూపాయల నిధులతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా సీసీ.రోడ్లు, డ్రైనేజ్ లు, అంగన్ వాడీ భవనం ప్రారంభించిన అనంతరం మాజీమంత్రి ప్రత్తిపాటి, ఎంపీ కృష్ణదేవరాయలు ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. మాజీ మంత్రి మాట్లాడుతూ.... అభివృద్ధికి మారుపేరు ముఖ్యమంత్రి చంద్రబాబని, తెలుగుదేశమంటే అభివృద్ధి.. అభివృద్ధి అంటే తెలుగుదేశమనే వాస్తవాన్ని ప్రజలు అంగీకరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధికి ప్రాధాన్యమిస్తోందని నరసరావు పేట ఎంపీ కృష్ణ దేవరాయలు తెలిపారు. బొప్పూడి గ్రామంలో ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించే పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని తెలిపారు.





సుస్థిర ఆదాయ కల్పనే లక్ష్యంగా

# ఆటో డ్రైవర్లకు సబ్సిడీతో ఆటోలు

- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి హామీ
- తెలుగునాడు ఆటో వర్కర్స్ యూనియన్ క్రమశిక్షణకు మారుపేరు..
- వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోండి..
- పోలీసుల, రవాణాశాఖాధికారులతో ఇబ్బందులుంటే నాకు చెప్పండి
- ఐడీకార్డులు అందజేసిన కోటంరెడ్డికి ఘన సన్మానం

నెల్లూరు, (చైతన్యరథం) : గత ప్రభుత్వంలో ఆటో డ్రైవర్లకు పూటగడవడమే కష్టంగా ఉండేదని, పోలీసులు, రవాణాశాఖాధికారులు కేసులు రాసి వేధించేవారని, ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా చర్యలు తీసుకున్నామని నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి అన్నారు. ట్రాపిక్ రూల్స్‌కు విరుద్ధంగా ఎవ్వరూ ప్రవర్తించొద్దని అన్ని పత్రాలను వాహనంలోనే ఉంచుకోవాలని ఆయన సూచించారు. తెలుగునాడు ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డిని ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సంరద్భంగా వారికి కోటంరెడ్డి ఐడీకార్డులు అందజేశారు. అనంతరం కోటంరెడ్డి మాట్లాడుతూ తెలుగునాడు ఆటో వర్కర్స్ యూనియర్ క్రమశిక్షణకు మారుపేరని పేర్కొన్నారు. వారికి ఎలాంటి ఇబ్బంది వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. దళిత ఆటోడ్రైవర్ల సుస్థిర ఆధాయ కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు సబ్సిడీ రూపంలో రాష్టంలోని ఆటో డ్రైవర్లకు 4074 ఆటోలను అందజేస్తున్నట్లు తెలిపారు.. ముప్పై వేలు డౌన్ పేమెంట్ కడితే మూడు లక్షల రూపాయల విలువైన ఆటోను ఇంటికి తెచ్చుకోవచ్చన్నారు. టీడీపీ నేత కువ్వారపు బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కోటంరెడ్డిని యూనియన్ నేతలు ఘనంగా సన్మానించారు.. ఈ కార్యక్రమంలో కువ్వారపు బాలాజీ, నాగేంద్ర నగర అద్యక్షులు చప్పిడి వెంగయ్య, నగర కార్యదర్శి ప్రసన్న కుమార్, నగర కోశాధికారి అన్నం చంద్రశేఖర్, మునుస్వామి, శ్యామ్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# కలిసి పనిచేద్దాం.. అభివృద్ధి సాధిద్దాం

- ఎమ్మెల్యే, కోటంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే సీవీ, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సమావేశం

నెల్లూరు, (చైతన్యరథం): కలిసి కట్టుగా పని చేసి నెల్లూరును అభివృద్ధి సాధించాలని ఎమ్మెల్యే కోటంరెడ్డి పిలుపు నిచ్చారు. సోమవారం నెల్లూరు నగరంలోని రూరల్ ఎమ్మెల్యే కార్యాలయంలో ఇష్టాగోష్టిలో మాట్లాడారు. గత ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి కృషి చేస్తున్నామని ఈ నేపథ్యంలో నేతలంతా కలిసి రావాలన్నారు. తనను గెలిపించడానికి కృషి చేసిన నేతల సలహాలతోనే ముందుకు వెళ్తానన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు, మంత్రి నారా లోకేశ్ ప్రోత్సాహంతోనే ముందుకు వెళ్ల గలుగుతున్నానన్నారు. వక్ఫ్‌బోర్డు చైర్మన్ అజీజ్ మాట్లాడుతూ తాను మునిసిపల్ చైర్మన్‌గా ఎన్నికకావడం వెనక కోటంరెడ్డి ఎంతో కృషి చేశారని ఆయన మేలు మరిచి పోలేనని అన్నారు. నెల్లూరు అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే వెంటే నడుస్తామన్నారు. సీనియర్ నాకుడు మాజీ ఎమ్మెల్యే సీసీ శేషారెడ్డి మాట్లాడుతూ రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసిన అనుభవంతో కోటంరెడ్డికి, అబ్దుల్ అజీజ్‌కి అభివృద్ధికి సహకరిస్తానని చెప్పారు. మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మాట్లాడుతూ మూడు సార్లు ఎమ్మెల్యే కావడం వెనుక నియోజకవర్గ ప్రజల్లో బలమైన ముద్ర వేసుకున్నారన్నారు. ఆయన పట్టుదల సాగించి నియోజకవర్గన్నా మరింత అభివృద్ధి చేయాలని కోరారు.





# అట్టహాసంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

- విజేతలకు ఎమ్మెల్యే ముత్తుముల బహుమతులు

గిద్దలూరు, (చైతన్యరథం) : ప్రకాశం జిల్లా, గిద్దలూరు పట్టణం, క్లబ్ రోడ్డులోని టెన్నిస్ కోర్టులో సంక్రాంతి ముగ్గుల పోటీలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ పోటీలలో గిద్దలూరు పరిసర ప్రాంతాలలోని మహిళలు అత్యధిక సంఖ్యలో పాన్నారు. న్యాయ నిర్ణేతలు ముగ్గులను పరిశీలించి విజేతలను నిర్ణయించారు. తెలుగింటి సంప్రదాయాలను ప్రతిబింభించే విధంగా వేసిన ముగ్గుల పోటిల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రిఫ్రిజిరేటర్, రెండవ బహుమతి వాషింగ్ మిషన్, మూడవ బహుమతి గ్రయిండర్ లను అందచేశారు. మొదటి విజేతగా పి. నాగదుర్గ, రెండవ విజేత దివ్యశ్రీ, మూడవ విజేతగా ఎస్. సరితలు, నిలిచారు. జేతలకు గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి, ఐవి సుబ్బారావు, మార్కాపురం డీఎస్పీ నాగరాజు గార్లు బహుమతులను అందచేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు మాజీ సర్పంచ్ దప్పిలి విజయ భాస్కర్‌రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు దుత్తా బాల ఈశ్వరయ్య, దప్పిలి కాశిరెడ్డి, పట్టణ అధ్యక్షులు సయ్యద్ శానేషా వలి మరియు పట్టణ కౌన్సిలర్లు పాల్గొన్నారు.




# క్యాలెండర్ ఆవిష్కరణ

ఒంగోలు, (చైతన్యరథం) : ప్రకాశం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ గారి చేతుల మీదుగా తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ జరిగింది.

# ముగిసిన స్పోర్ట్స్ మీట్

నెల్లూరు, (చైతన్యరథం) : నెల్లూరు నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ స్పోర్ట్స్ మీట్ ఆదివారంతో ముగిసింది. కార్యక్రమానికి నెల్లూరు నగర డీఎస్పీ డి శ్రీనివాసులురెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రీడలలో కూడా ఉత్సాహంగా పాల్గొని మంచి క్రీడాకారులుగా రాణించాలన్నారు.

తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత స్థానాల్లో చూసేందుకు ఎంతో కష్టపడి చదివిస్తున్నారన్నారు. నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్లో నాణ్యమైన విద్యతోపాటు ఇటువంటి క్రీడా పోటీలను నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ఆటల పోటీలలో పాల్గొనడం ద్వారా మంచి ఆరోగ్యంతో కూడిన క్రమశిక్షణ అలవబడుతుందన్నారు. నారాయణ విద్యాసంస్థల జనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నారాయణ విద్యా సంస్థల్లో చదివే విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్మన్నారు. విద్యార్థులకు క్రీడా పోటీలు ఇతర సామాజిక కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్నామన్నారు

అనంతరం డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా కబడ్డీ, కోకో, త్రో బాల్ రన్నింగ్ రేస్, తదితర క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు మెమెంటోలు అందించారు. ఈ కార్యక్రమంలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ ఆర్ ఐ ఆదిశేషయ్య, అన్ని పాఠశాలల ప్రిన్సిపాళ్ళు ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




# కోలాహలంగా సంక్రాంతి సంబరాలు

- పాల్గొన్న మాలేపాటి రవీంద్ర నాయుడు, మాలేపాటి భాను

కావలి, (చైతన్యరథం) : కమ్మసేవా సమితి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఆదివారం కోలాహలంగా జరిగాయి. వనభోజన మహొత్సవంగా నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాలేపాటి రవీంద్ర నాయుడు, మాలేపాటి భాను హాజరయ్యారు.

ఈ సందర్భంగా అతిరధమహారథులతో కలిసి జ్యోతి ప్రజ్వలనం చేశారు. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శనను తిలకించారు. కమ్మవారి సేవా సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అలాగే విద్యలో రాణించిన విద్యార్థులకు పారితోషికాలు అందించారు. అత్యధిక సంఖ్యలో పాల్గొన్న కమ్మ సోదరీ సోదరమణులను ఉద్దేశించి మాలేపాటి భాను మాట్లాడుతూ మాలేపాటి వంశ సహాయ సహకారాలు కమ్మవారి సేవా సమితికి ఎల్లప్పటికీ ఉంటాయని, మనమంతా కలిసికట్టుగా ఉండాలని, ఈ సందర్భంగా అందరికీ సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### వివాహ వేడుకల్లో మాలేటి

దగదర్తి మండలం, వెలిపోడు గ్రామ వాస్తవ్యులు, మాలేపాటి వంశాభిమాని షేక్ ఫైరోజ్ వివాహం ఈరోజు పడుగుపాడులోని పుచ్చలపల్లి సుందరయ్య కళ్యాణ మండపంలో జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు గారు వివాహానికి హాజరై వరుడు షేక్ ఫైరోజ్ ను ఆశీర్వదించడం జరిగింది. ఈ సందర్భంగా సుబ్బానాయుడు గారితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మల్లికార్జున, ఖాజా రంతుల్లా, జిలాని మరియు వారి బంధుమిత్రులు ఉన్నారు.







# శ్రీ సత్యసాయి జిల్లాలో రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి

◆కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి సోమన్న హామీ

◆ పెనుకొండలో రైల్వే ఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన మంత్రి

పెనుకొండ (చైతన్యరథం): శ్రీ సత్యసాయి జిల్లాలో నెలకొన్న రైల్వే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కేంద్ర రైల్వే, జలశక్తి సహాయ మంత్రి సోమన్న హామీ ఇచ్చారు. పెనుకొండ పట్టణంలో 33.50 కోట్ల రూపాయలతో పూర్తయిన రైల్వే ఓవర్ బ్రిడ్జ్‌ని మంత్రి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి పలు సమస్యలను కేంద్ర మంత్రి సోమన్న దృష్టికి తీసుకెళ్లారు. పెనుకొండ నియోజకవర్గం సోమందేపల్లి మండలం చాకర్లపల్లి రైల్వే బ్రిడ్జి పరిశీలించారు. అలాగే పది సంవత్సరాలుగా ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణాన్ని మంత్రితో కలిసి పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని మంత్రికి ఎంపీ విన్నవించారు. సోమందేపల్లి మండలం చాకర్లపల్లి రైల్వే బ్రిడ్జి పది సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉందని, బ్రిడ్జి నిర్మాణాన్ని పూర్తిచేయాలని అడిగిన వెంటనే ఈ ఏడాదిలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చినందుకు మంత్రికి ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గేట్ ఆంజనేయస్వామి గుడి దగ్గర మరో రైల్వే వంతెన కావాలని అడగగా స్పందించిన మంత్రి గారు నెలరోజుల లోపే దానికి అయ్యే ఖర్చు అంచనా వెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా పార్లమెంట్ పరిధిలోని రైల్వే సమస్యలన్నీ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి కోరగా మంత్రి









సానుకూలంగా స్పందించారు. అనంతరం పుట్టపర్తిలోని శ్రీ భగవాన్ సత్యసాయి బాబా మహాసమాధిని కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, పుట్టపర్తి శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, ఎమ్మెల్సీ మంగమ్మ, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.ఎస్. చేతన్, రైల్వే అధికారులు పాల్గొన్నారు.





మడకశిర ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజు ఆదివారం కాణిపాకం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో ధ్వజస్తంభానికి నమస్కరిస్తున్న దృశ్యం. అనంతరం వినాయక స్వామి చిత్రపటాన్ని ఎమ్మెల్యేకు అందజేస్తున్న దృశ్యం

## మైలవరం కాలువపై ఆక్రమణలు తొలగించండి

◆ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి

ప్రొద్దుటూరు (చైతన్యరథం): ప్రొద్దుటూరు మండలం గోపవరం పంచాయతీ పరిధిలోని కాల్వకట్ట వీధిలో మైలవరం కెనాలపై ఆక్రమణలను తక్షణమే తొలగించాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి ఆక్రమణలదారులకు సూచించారు. ఆదివారం ఆ ప్రాంత వాసులు టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తొలగించేందుకు కొంత సమయం ఇవ్వాలని ఎమ్మెల్యేని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే వరద మైలవరం కెనాల్ పై ఆక్రమణలు తొలగించి కాలువ మారమ్మతులను చేయాలని , పనులు ప్రారంభించినందున త్వరలోనే వాటిని తొలగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చల పుల్లయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, కేసి కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ ద్వార్సల గురివిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనకే జాబ్ మేళా

◆ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి స్పష్టీకరణ

◆పులివెందులలో జాబ్ మేళా విజయవంతం

◆జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్సీ

పులివెందుల (చైతన్యరథం): గ్రామీణ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలన్న ఉద్దేశంతోనే జాబ్ మేళా ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తెలిపారు. పులివెందులలోని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం సిడప్ , స్కిల్ ఏపీ ఆధ్వర్యంలో 26 కంపెనీలతో మెగాజాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ప్రారంభించారు. జాబ్ మేళాకు రాయలసీమ జిల్లాల నుండి 2352 మంది నిరుద్యోగులు హాజరవ్వగా 1040 మంది ఎంపికయ్యారు. జాబ్ మేళా కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం హాజరైన నిరుద్యోగులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ అనేకమంది యువతీ యువకులు ఏ విధంగా ఉద్యోగాలు సంపాదించాలని అవగాహన లేక ఇళ్లకే పరిమితమవుతున్నారని అన్నారు. వీరందరికీ జాబ్ మేళ ఒక ఫ్లాట్ ఫామ్ అని గ్రామీణ నిరుద్యోగులకు ఉద్యోగం కల్పించాలన్న లక్ష్యంతో దాదాపు 26 కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



పులివెందుల నియోజకవర్గమే కాకుండా రాయలసీమ మొత్తంలో భారీగా జాబ్‌మేళకు నిరుద్యోగ యువతులు హాజరయ్యారని ఇంటర్మీడియట్ ,ఐటిఐ నుంచి ఎంటెక్ వరకు వారి అర్హతలనుబట్టి ఉద్యోగ అవకాశాలను కల్పించడం జరుగుతుందన్నారు. జాబ్ మేళలో కొంతమందికి ఉద్యోగాలు రావచ్చు మరి కొద్ది మందికి రాకపోవచ్చు అని కానీ ఎవరూ కూడా నిరుత్సాహపడవద్దని మళ్లీ రెండు నెలల్లో ఇంకా మంచి కంపెనీలతో జాబ్ మేళా నిర్వహిస్తామని తెలిపారు. నిరుద్యోగ యువతీ యువకులు తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల ముందు 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని ఆ మేరకే సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సూచనలు, సలహాలతో ఈ మెగా జాబ్‌మేళా నిర్వహించినట్లు తెలిపారు. అందరూ ఈ అవకాశాన్ని సద్వినియం చేసుకోవాలన్నారు.

**ఎంపికైన వారికి నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్సీ**

ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు నిరుద్యోగుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ మెగా జాబ్‌మేళాకు మొత్తం 2352 మంది నిరుద్యోగులు ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. వివిధ కంపెనీలకు చెందిన హెచ్‌ఆర్‌లు 1040 మందిని ఎంపిక చేశారు. ఎంపికైన ఉద్యోగులకు ఎమ్మెల్సి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కిల్ డెవలప్మెంట్ అధికారులు, 26 కంపెనీల హెచ్‌ఆర్‌లు , నిరుద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

తరలివచ్చిన నిరుద్యోగులకు ఏపీ స్కిల్ ఉద్యోగ సిబ్బంది రిజిస్ట్రేషన్ ఇంటర్వ్యూకి సూచనలు ఇచ్చారు. ట్రిబుల్ ఐటీ విద్యార్థులు కూడా నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు వెళ్లడానికి, రిజిస్ట్రేషన్ చేయించడానికి సహాయం చేశారు. జాబ్ మేళాకు వచ్చిన నిరుద్యోగులకు ఉదయం అల్పాహారంతో పాటు మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు కూడా ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాలరెడ్డి ఏర్పాటు చేశారు. సాయంత్రం వరకు ఈ జాబ్ మేళా కొనసాగింది. ఉన్నత పాఠశాల ప్రాంగణమంతా నిరుద్యోగులు, వారి తల్లిదండ్రులతో కిటికిటలాడింది.

# ఆప్ పాలనలో ఢిల్లీ అభివృద్ధి శూన్యం

◆ప్రధాని నరేంద్ర మోదీ విమర్శ

◆నమో భారత్ కారిడార్ ప్రారంభం

న్యూఢిల్లీ: ఢిల్లీ ప్రజలు ఆప్ ప్రభుత్వంతో విసిగిపోయారని ప్రధాని నరేంద్ర మోదీ విమర్శించారు. ప్రస్తుతం వారు దేశ రాజధానిని అభివృద్ధి బాటలో నడిపే ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారన్నారు. గత పదేళ్ల ఆప్ ప్రభుత్వ పాలనలో ఢిల్లీ అభివృద్ధి పట్టాలు తప్పిందని మండిపడ్డారు. కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ ప్రజావ్యతిరేక పార్టీ అని దుయ్యబట్టారు. ప్రపంచంలోనే అత్యుత్తమ రాజధాని నగరంగా ఢిల్లీని అభివృద్ధి చేయడం బీజేపీకి మాత్రమే సాధ్యమని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమకు అవకాశం ఇవ్వాలని ప్రజలను కోరారు.

దేశ రాజధానిలో బీజేపీ త్వరలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. ఢిల్లీ ప్రజలకు వచ్చిన ఆపదను దూరం చేయడానికి తాము నిరంతరం కృషి చేస్తున్నామన్నారు. కొవిడ్ సమయంలో



ప్రజలంతా సరైన వైద్య సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతుంటే కేజ్రీవాల్ మాత్రం అద్దాల మేడ నిర్మించుకోవడంలో బిజీగా ఉన్నారని మండిపడ్డారు.

### నమో భారత్ కారిడార్ ప్రారంభం

ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ-ఘజియాబాద్- మీరట్ నమో భారత్ కారిడార్ ప్రారంభించారు. ఉత్తరప్రదే శ్‌లోని సాహిబాబాద్, ఢిల్లీలోని న్యూ అశోక్‌నగర్ మధ్య నమో భారత్ ఆర్ఆర్ఎస్ కారిడార్‌లో 13 కిలోమీటర్ల అదనపు సెక్షన్‌ను ప్రారంభించారు. అనంతరం ఆయన విద్యార్థులతో కలిసి సాహిబాబాద్ నుంచి న్యూ అశోక్‌నగర్ వరకు ప్రయాణించారు. ఈ మార్గంలో కొత్తగా ప్రారంభించిన రైలు 13 కి.మీ విభాగంలో 6 కి.మీ మేర భూగర్భంలో నడవనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. నమో భారత్ రైళ్లు భూగర్భ విభాగంలో నడపడం ఇదే తొలిసారని తెలిపారు.

### మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యే దృష్టి

ఢిల్లీ బీజేపీ అధ్యక్షుడు వీరేంద్ర సచ్దేవా మాట్లాడుతూ... ఢిల్లీ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 12,200 కోట్లు కేటాయించిందని అన్నారు. ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టిసారించిందని పేర్కొన్నారు. రిథాలా-కుండ్లి మెట్రో పొడిగింపు, జనక్‌పురి-కృష్ణా పార్క్ మెట్రో లైన్, ర్యాపిడ్ రైల్ కారిడార్ వంటి ప్రాజెక్టులను ఆయన ప్రస్తావించారు. ఢిల్లీని ఎవరైనా అభివృద్ధి చేస్తే అది ప్రధాని మోదీ మాత్రమే అని అన్నారు.



# ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. నలుగురు మావోయిస్టుల మృతి

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్‌లోని బస్తర్ రీజియన్ మరోసారి కాల్పుల మోతతో దద్దరిల్లింది. నారాయణ్‌పూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లోని దండకారణ్యంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. మావోయిస్టుల కాల్పుల్లో డీఆర్‌జీ కానిస్టేబుల్ చనిపోయారు.

శనివారం అర్ధరాత్రి అబుబ్‌మడ్‌లోని అటవీ ప్రాంతంలో డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్, సీఆర్పీఎఫ్ బలగాలు సంయుక్తంగా గాలింపు చేపట్టాయి. ఈక్రమంలో భద్రతా బలగాలపై మావోయిస్టులు కాల్పులు జరిపారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన ఎదురు కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మరణించారు. మావోయిస్టుల కాల్పుల్లో దంతెవాడ డీఆర్‌జీ హెడ్ కానిస్టేబుల్ సన్ను కరమ్ ప్రాణాలు కోల్పోయారు. ఘటనా స్థలంలో ఏకే 47తోపాటు సెల్ఫ్ లోడింగ్ రైఫిళ్లు స్వాధీనం చేసుకున్నామని అధికారులు తెలిపారు. ఆ ప్రాంతంలో ఇంకా గాలింపు కొనసాగుతున్నదని తెలిపారు.

# పోర్‌బందర్‌లో కూలిన హెలికాప్టర్

◆ముగ్గురు సిబ్బంది మృతి

పోర్‌బందర్: తీర రక్షక దళానికి చెందిన హెలికాప్టర్ ఒకటి గుజరాత్‌లోని పోర్‌బందర్ తీరంలో కుప్పకూలింది. ఈ ఘటలో ముగ్గురు సిబ్బంది మృతి చెందినట్లు సమాచారం. కోస్ట్‌గార్డ్ గార్డ్ ఎయిర్ ఎన్‌క్లేవ్‌లో ఇది కూలిపోయినట్లు తెలుస్తోంది. వీరిలో ఇద్దరు పైలట్లు ఉన్నట్టు భావిస్తున్నారు. ఈ విషయాన్ని ఐసీజీ అధికారులు ప్రకటించారు. ఈ హెలికాప్టర్ ప్రయాణం మొదలుపెట్టాక సాంకేతిక సమస్యలను ఎదుర్కొంది. ఆ తర్వాత కొద్దిసేపటికే అది కూలిపోయింది. దీనిపై కోస్టుగార్డు ఇప్పటికే దర్యాప్తు చేపట్టింది.

ఏఎల్‌హెచ్ హెలికాప్టర్లలో కీలక రక్షణ చర్యలకు హిందూస్థాన్ ఏరోనాటికల్ సంస్థ ఇప్పటికే చర్యలు చేపట్టిన విషయం తెలిసిందే. గతేడాది కూడా ఈ శ్రేణి హెలికాప్టర్లు ప్రమాదాలకు గురయ్యాయి. వీటిల్లో డిజైన్ సమస్యలు ఉండటంతో చాలాచోట్ల వీటిని వినియోగించడం లేదు.

గతేడాది మార్చి 8న మన నౌకాదళానికి చెందిన ఏఎల్‌హెచ్ ధ్రువ్ ముంబయి తీరంలో ప్రమాదానికి గురైంది. అందులోని



ముగ్గురు సిబ్బందిని నేవీ పెట్రోలింగ్ ఎయిర్ క్రాఫ్ట్ సాయంతో రక్షించారు. ఈ ఘటన తర్వాత వీటి వినియోగాన్ని త్రివిధ దళాల్లో నిలిపివేశారు. కొన్నాళ్లకు సైన్యం వీటి సేవలను పునరుద్ధరించగా.. ఆ తర్వాత కొన్నాళ్లకే మరో హెలికాప్టర్ కూలిపోవడం గమనార్హం. నాడు సాంకేతిక లోపం తలెత్తడంతో జమ్మూకశ్మీర్‌లోని కిన్వాడ్ జిల్లా అటవీ ప్రాంతంలో అత్యవసరంగా దించేందుకు ప్రయత్నిస్తుండగా ఈ చాపర్ కుప్పకూలింది. ఆ ఘటనలో తెలంగాణకు చెందిన సాంకేతిక నిపుణుడు పబ్బుల అనిల్ (29) మృతి చెందారు.

# కారును ఢీకొట్టిన డంపర్.. ఇద్దరు బీజేపీ నేతల మృతి

భువనేశ్వర్: భారతీయ జనతా పార్టీ నేతలు ప్రయాణిస్తున్న కారును డంపర్ ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఇద్దరు బీజేపీ నేతలు మరణించగా మరికొందరు గాయపడ్డారు. అయితే ఉద్దేశపూర్వకంగానే డంపర్ డ్రైవర్ తమ కారును ఢీకొట్టినట్లు గాయపడిన బీజేపీ నేతలు ఆరోపించారు. ఈ నేపథ్యంలో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఒడిశాలోని సంబల్‌పూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. కొందరు బీజేపీ నేతలు కారులో భువనేశ్వర్ నుంచి కర్డోలాకు తిరిగి వెళ్తున్నారు. ఆదివారం తెల్లవారుజామున ఎన్‌హెచ్ 53లో ఆ కారును డంపర్ ఢీకొట్టింది. దీంతో అది బోల్తా పడింది. బీజేపీ గోశాల మండల అధ్యక్షుడు దేబేంద్ర నాయక్, మాజీ సర్పంచ్ మురళీధర్ చురియా ఈ ప్రమాదంలో మరణించారు. డ్రైవర్‌తోపాటు మరో ముగ్గురు బీజేపీ నేతలు గాయపడ్డారు. వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

కాగా, డంపర్ డ్రైవర్ తమ కారును మూడుసార్లు ఢీకొట్టినట్లు గాయపడిన బీజేపీ నేత సురేష్ చందా ఆరోపించారు. ఉద్దేశపూర్వకంగానే ఈ ప్రమాదం చేసినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో డంపర్ డ్రైవర్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# జేడీఎస్ నిర్వీర్యానికే కాంగ్రెస్ కుట్ర

◆ప్రలోభ పెట్టినట్లు ఎమ్మెల్యేలు స్వయంగా చెప్పారు

◆కేంద్ర మంత్రి కుమారస్వామి సంచలన ఆరోపణ

బెంగళూరు: జేడీఎస్ పార్టీని పూర్తిగా నిర్వీర్యం చేసేందుకే ఆపరేషన్ హస్త కుట్ర పన్నారని కేంద్రమంత్రి కుమారస్వామి సంచలన ఆరోపణలు చేశారు. బెంగళూరులో కుమారస్వామి మీడియాతో మాట్లాడుతూ జేడీఎస్ పార్టీకి చెందిన 12-13 మంది ఎమ్మెల్యేలను పార్టీ మార్పించే ప్రయత్నాలు జరిగాయన్నారు. అయితే జేడీఎస్ ఎమ్మెల్యేలను మార్పు చేయడం అంత సులువు కాదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాపాలు పెరిగాయన్నారు.

తమ ఎమ్మెల్యేలు తనకు పూర్తి సమాచారం అందించారన్నారు. సంక్రాంతి ముగిసేదాకా ఏమీ మాట్లాడేది లేదన్నారు. జేడీఎస్ ఇటువంటి కుట్రలకు భయపడేది లేదని, జేడీఎస్‌ను ఎప్పటికీ నిర్వీర్యం చేయలేరన్నారు. దేవుడే కాంగ్రెస్‌కు తగిన శిక్ష వేస్తారన్నారు. దేశంలో గ్యారెంటీలకు పోటీ పడుతున్నారన్నారు. తొలుత అమలు చేసిన హిమాచల్ ప్రదేశ్ పరిస్థితి ఏం జరిగిందో తెలిసిందేనన్నారు. రాష్ట్రంలో ఎటువంటి పరిస్థితి ఉందో కాంగ్రెస్



ఎమ్మెల్యేలు గ్రాంట్ల కోసం ఎన్ని తంటాలు పడుతున్నారో అందరికీ తెలుసన్నారు.

కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఆత్మాభిమానం ఉంటే ప్రభుత్వం ఏ దిశగా వెళుతుందో దృష్టిసారించాలన్నారు. మైసూరులో ప్రిన్సెస్ (మహారాణి) పేరుతో ఉండే రోడ్డుకు సిద్దరామయ్య పేరు పెట్టాలనే ప్రస్తావనపై ఆయన ఎద్దేవా చేశారు. కర్ణాటకకే సిద్దరామయ్య పేరు పెడితే బాగుంటుందన్నారు.

# జగన్నాథుడి ఆలయంపై డ్రోన్ కలకలం!

పూరి: ఒడిశాలోని ప్రసిద్ధ శ్రీక్షేత్రమైన పూరీ జగన్నాథుడి ఆలయంపై డ్రోన్ కనిపించడం కలకలం సృష్టిస్తోంది. ఆదివారం తెల్లవారుజామున ఈ సంఘటన చోటు చేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై ఆందోళనలు వ్యక్తం అవుతున్నాయి.

పూరీ జగన్నాథుడి ఆలయం సహా చుట్టుపక్కల ప్రాంతం 'నో ఫ్లై జోన్'లో ఉంది. కాగా తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఆలయంపై ఒక డ్రోన్ అనుమానాస్పద రీతిలో కనిపించింది. అరగంట పాటు అది గుడిపై చక్కర్లు కొట్టింది. దీంతో భద్రతాపరమైన ఆందోళనలు రేకెత్తుతున్నాయి. అయితే ఆ డ్రోన్ ఎక్కడి నుంచి వచ్చిందో తెలియాల్సి ఉంది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అందుకోసం బృందాలను ఏర్పాటు చేశారు. "ఆలయంపై డ్రోన్ ఎగరడం చట్ట విరుద్ధం. భద్రతా పరమైన నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఆలయం చుట్టు ఉన్న నాలుగు వాచ్‌టవర్ల వద్ద 24 గంటలూ పోలీసు సిబ్బందిని మోహరించేందుకు ప్రభుత్వం యోచిస్తోంది" అని రాష్ట్ర మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్ పేర్కొన్నారు. ఆలయంపై డ్రోన్ ఎగరవేసింది బహుశా సోషల్ మీడియా వ్లాగర్ కావొచ్చని.. అయినప్పటికీ దీని వెనక ఉన్న ఉద్దేశాన్ని తోసిపుచ్చలేమని మంత్రి అన్నారు. నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు.



# అమెరికాలో భారీ మంచు తుపాను ముప్పు

## ◆అప్రమత్తమైన పలు రాష్ట్రాలు

అమెరికా ముంగిట భారీ మంచు తుపాను ముప్పు పొంచి ఉంది. దీంతో అనేక రాష్ట్రాల్లో భారీ స్థాయిలో మంచు, వర్షంతోపాటు అత్యంత కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కానున్నాయి. ఈ దశాబ్దిలోనే అతి తీవ్ర తుపానుగా వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. దాదాపు పదిహేనుకు పైగా రాష్ట్రాలపై దీని ప్రభావం ఉండనుందని.. సుమారు 6 కోట్ల మంది ప్రభావితమయ్యే అవకాశం ఉందని సమాచారం.

మధ్య అమెరికాలో మొదలైన శీతల తుపాను తూర్పు దిశగా కదలనున్నట్లు నేషనల్ వెదర్ సర్వీస్ వెల్లడించింది. పోలార్ వర్టెక్స్ కారణంగా ప్రతికూల వాతావరణ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నట్లు తెలిపింది. మిస్సోరీ నుంచి మధ్య అట్లాంటిక్ వరకు ఇది విస్తరించనుందని, గడిచిన దశాబ్దిలోనే అతి తీవ్ర శీతల తుపానుగా మారనున్నట్లు అంచనా వేసింది. ఈ ప్రాంతాల్లో ప్రయాణం ప్రమాదకరంగా ఉండనుందని పేర్కొంది. మరోవైపు అమెరికాలో 2011 తర్వాత అత్యంత శీతల జనవరిగా నిలవనుందని ప్రైవేటు వాతావరణ విభాగం 'అక్యూవెదర్' కూడా అంచనా వేసింది. దీని తీవ్రత వారంపాటు ఉండనున్నట్లు తెలిపింది.



వాతావరణ శాఖ హెచ్చరికలతో అనేక రాష్ట్రాలు అప్రమత్తం అయ్యాయి. కెంటకీ, వర్జీనియా, కాన్సాస్, ఆర్కాన్సాస్ రాష్ట్రాలు ఇప్పటికే ఎమర్జెన్సీ విధించాయి. ప్రతికూల వాతావరణాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని మేరీల్యాండ్ గవర్నర్ కూడా ప్రకటించారు. మిస్సిస్సిపీ, ఫ్లోరిడా వంటి దక్షిణాది రాష్ట్రాలు కూడా ప్రమాదకర చలి వాతావరణం ఉంటుందని హెచ్చరించాయి. మిస్సోరీ, ఇల్లినోయిలో భారీ మంచు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

కన్సాస్, ఇండియానా తదితర ప్రాంతాల్లో 20 సెం.మీ, వర్జీనియాలో 10 నుంచి 25 సెం.మీ మేర మంచు కురిసే అవకాశం ఉన్నట్లు అంచనా. ఈ తుపాను ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు వాషింగ్టన్ డీసీ, బాల్టిమోర్, ఫిలడెల్ఫియాలు సిద్ధమవుతున్నాయి. ప్రతికూల వాతావరణం కారణంగా అనేక ప్రాంతాల్లో రవాణాకు తీవ్ర అంతరాయం ఏర్పడనుంది.. వాహనదారులు మంచులోనే చిక్కుకుపోయే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. మొత్తంగా అమెరికాలో పలు రాష్ట్రాల్లో కోట్ల మందిపై ప్రభావం చూపనుంది.. వాతావరణశాఖ సూచనలను గమనిస్తూ ఉండాలని సూచించింది.

# హమాస్‌పై విరుచుకుపడ్డ ఇజ్రాయెల్



హమాస్‌పై ఇజ్రాయెల్ దాడులను తీవ్రతరం చేసింది. ఈ క్రమంలోనే గత రెండు రోజుల్లో 100కుపైగా ఉగ్ర స్థావరాలపై విరుచుకుపడినట్లు ప్రకటించింది. ఇటీవలి కాలంలో తమ దేశంపైకి రాకెట్ దాడులు జరిపిన ప్రదేశాలనూ లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. ఇజ్రాయెల్ దాడుల్లో పదుల కొద్ది పౌరులు మృతి చెందినట్లు పాలస్తీనా అధికారులు తెలిపారు.

హమాస్ నెట్‌వర్క్ అంతమే లక్ష్యంగా ఇజ్రాయెల్ జరిపిన భీకర దాడులతో గాజా ఇప్పటికే అతలాకుతలమైంది. అయినప్పటికీ.. ఇటీవలి కాలంలో హమాస్ ఉగ్రవాదులు మరోసారి వరుస రాకెట్ దాడులకు తెగబడుతున్నారు. ఇవి ఇలాగే కొనసాగితే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఇజ్రాయెల్ రక్షణ శాఖ మంత్రి కాట్జ్ ఇటీవల హెచ్చరించారు. ఈక్రమంలోనే దాడులను ముమ్మరం చేసినట్లు తెలుస్తోంది.

"గాజా వ్యాప్తంగా రెండు రోజుల్లో 100కు పైగా ఉగ్ర లక్ష్యాలపై వాయుసేన దాడులు జరిపింది. పదుల సంఖ్యలో ఉగ్రవాదులను మట్టుబెట్టింది" అని ఇజ్రాయెల్ మిలిటరీ ఓ ప్రకటనలో తెలిపింది. ఇదిలా ఉండగా.. టెల్‌అవీవ్ దాడుల్లో శనివారం 30 మందికిపైగా పౌరులు మృతి చెందినట్లు గాజా అధికారులు తెలిపారు. మరోవైపు.. ఓ ఇజ్రాయెల్ బందీ వీడియోను హమాస్ విడుదల చేసిన విషయం తెలిసిందే.

ఈ వీడియోలో 19 ఏళ్ల లిరి అల్బాగ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. 450 రోజులకు పైగా తాను హమాస్ చెరలో బందీగా ఉన్నట్లు వీడియోలో వెల్లడించారు. బందీలను రక్షించాలని టెల్‌అవీవ్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లిరి అల్బాగ్ ఓ నిఘా సైనికురాలని ఇజ్రాయెల్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి.



### అమెరికాలోకి భారతీయుల అక్రమ రవాణా

# మరోసారి భారత్ ఆందోళన

ఇటీవల కెనడా మీదుగా అమెరికాకు భారతీయులను అక్రమంగా తరలించడం పెరిగినట్లు వార్తలు వస్తున్నాయి. తమ దేశస్థులను కెనడా మీదుగా అక్రమంగా పంపిస్తుండటంపై భారత్ మరోసారి ఆందోళన వ్యక్తం చేసింది. తాజాగా ఈ అంశంతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తులు ఓ ఆంగ్లపత్రికతో మాట్లాడుతూ ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ఈ అక్రమ రవాణాపై గడిచిన రెండేళ్లలో కెనడా వద్ద భారత్ పలుమార్లు ఆందోళన వ్యక్తం చేసింది.

ఇదే విషయంపై గ్లోబల్ అఫైర్స్ కెనడా విభాగం ప్రతినిధి స్పందిస్తూ "భారత్-కెనడా మధ్య విస్తృతమైన ప్రజా సంబంధాలున్నాయి. వేర్వేరు అంశాలపై ఇరు దేశాలు చర్చలు జరుపుతున్నాయి. వీటిలో విదేశాల్లో మా పౌరుల వలసలు, భద్రత, సంక్షేమం వంటి అంశాలుంటాయి. నేరాలు, మోసాలను అదుపు చేయడానికి భారత్ అధికారులతో కలిసి పనిచేయడానికి కెనడా సిద్ధంగా ఉంది" అని పేర్కొన్నారు.

గుజరాత్‌కు చెందిన ఓ కుటుంబం కెనడా సరిహద్దు నుంచి అక్రమంగా అమెరికాలోకి ప్రవేశిస్తున్న సమయంలో తీవ్ర శీతల వాతావరణం కారణంగా 2022 జనవరిలో మరణించిన విషయం తెలిసిందే. ఈ కేసును ఆధారంగా చేసుకొని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు భవేష్ పటేల్‌తో పాటు మరికొందరిపైనా మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేసింది. దీనికి సంబంధించి డిసెంబర్ చివరి వారంలో ముంబయి, నాగపూర్, గాంధీనగర్, వడోదర సహా మొత్తం 8 ప్రాంతాల్లో ఈడీ దాడులు చేసింది.

# మమ్మల్ని రక్షించండి.. హమాస్ చెరలోని బందీల ఆర్తనాదాలు



ఇజ్రాయెల్- హమాస్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. ఈక్రమంలోనే తమ చెరలో బందీలుగా ఉన్న వ్యక్తుల వీడియోలను హమాస్ విడుదల చేస్తోంది. ఇజ్రాయెల్‌కు చెందిన నిఘా సైనికురాలి వీడియోను హమాస్ తాజాగా విడుదల చేసింది. ఇజ్రాయెల్‌పై ఒత్తిడి పెంచేందుకు హమాస్ మిలిటరీ విభాగమైన అల్ కస్సామ్ బ్రిగేడ్ ఈ వీడియోను విడుదల చేసినట్లు తెలుస్తోంది. అందులో 19 ఏళ్ల లిరి అల్బాగ్ తన ఆవేదనను వ్యక్తం చేశారు. 450 రోజులకు పైగా తాను హమాస్ చెరలో బందీగా ఉన్నట్లు వీడియోలో వెల్లడించారు. ఈ సందర్భంగా తమను రక్షించాలని టెల్‌అవీవ్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. లిరి అల్బాగ్ ఓ నిఘా సైనికురాలని ఇజ్రాయెల్‌కు చెందిన వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. గాజా సరిహద్దు సమీపంలోని నహల్ ఓజ్ సైనిక స్థావరం వద్ద ఐడీఎఫ్ నిఘా సైనికులు ఉన్నారు. ఆ సమయంలో మిలిటెంట్ గ్రూప్ దాడి చేసింది. ఈ దాడుల్లో 15 మంది మరణించగా.. లిరితో పాటు మరో ఆరుగురిని ఆ సంస్థ బందీలుగా తీసుకెళ్లింది.

ఈ వీడియోపై బాధితురాలి కుటుంబసభ్యులు స్పందించారు. 'ఆ దృశ్యం మమ్మల్ని కలవరపరుస్తోంది. లిరి మానసిక వేదనతో ఉన్నట్లు తెలుస్తోంది' అని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆ సంస్థ వద్ద బందీలుగా ఉన్నవారిని వెంటనే విడిపించాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు విజ్ఞప్తి చేశారు.

2023లో ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి చేయడంతో సుమారు 1,200 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 251 మందిని ఆ సంస్థ బంధించి గాజాలోకి తీసుకెళ్లింది. దీంతో ఇజ్రాయెల్ చేపట్టిన ప్రతిదాడుల్లో గాజాలో 43వేల మందికి పైగా ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మధ్యలో తాత్కాలికంగా జరిగిన కాల్పుల విరమణ ఒప్పందం వేళ కొందరు బందీలు విడుదల కాగా.. ఇంకా 97 మంది హమాస్ చెరలోనే ఉన్నారు. అయితే పలు ఘటనల్లో మరి కొందరు మృతి చెందారు. ప్రస్తుతం 51 మంది మాత్రమే సజీవంగా ఉండి ఉంటారని ఇజ్రాయెల్ మీడియా చెబుతోంది.

# ట్రంప్‌తో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని భేటీ

అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్ మరికొన్ని రోజుల్లో అధికార బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ క్రమంలో ఇటలీ ప్రధాని జార్జియా మెలోని ట్రంప్‌తో భేటీ అయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి. శనివారం ఫ్లోరిడాలోని మార్-ఎ-లాగో ఎస్టేట్లో ఈ ఇరువురు నేతలు సమావేశమయ్యారు. 'ఇది సంతోషకరమైన సమయం. అద్భుతమైన మహిళ, ఇటలీ ప్రధానితో ఉన్నాను' అని ట్రంప్ అక్కడి వారితో పేర్కొన్నారు.

ఇరువురి నేతల సమావేశానికి సంబంధించిన వివరాలు వెల్లడి కాలేదు. అయితే, ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం, వాణిజ్య సమస్యలు, మధ్యప్రాచ్యంలో నెలకొన్న ఉద్రిక్తతలతో పాటు ఇరాన్‌లో నిర్బంధించిన ఇటాలియన్ జర్నలిస్టు విడుదల వంటి అంశాల గురించి చర్చించినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఇటాలియన్ వార్తా సంస్థలు వెల్లడిస్తున్నాయి. దీనిపై ప్రధాని కార్యాలయం ఎలాంటి ప్రకటన చేయలేదు. మరోవైపు.. ఇటలీకి చెందిన ఓ జర్నలిస్టును టెహ్రాన్ అధికారులు అరెస్టు చేశారు. ఈ విషయాన్ని ఇటలీ విదేశాంగ శాఖ ధ్రువీకరించింది.

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం ట్రంప్‌తో అనేక మంది దేశాధినేతలు భేటీ అయ్యారు. ఇటీవల అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలి , హంగేరీ ప్రధాని విక్టోర్ అర్బన్, కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో సైతం ఆయనతో సమావేశమయి చర్చలు జరిపారు.

# రష్యా, ఉత్తరకొరియాలకు భారీ ప్రాణనష్టం

### ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ

ఉక్రెయిన్‌తో జరుగుతున్న యుద్ధంలో రష్యాకు మద్దతుగా ఉత్తరకొరియా సైన్యం పోరాడుతున్న సంగతి తెలిసిందే. కాగా ఉక్రెయిన్‌పై దాడులకు దిగుతున్న రష్యా, ఉత్తర కొరియా సైనికులు తమ సైన్యం చేతుల్లో ఓటమిని చవిచూస్తున్నాయని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అన్నారు. రష్యాలోని దక్షిణ కుర్స్ ప్రాంతంలో రెండు రోజులుగా జరుగుతున్న ఘర్షణల్లో తమ సైనికులు భారీగా విరుచుకుపడడంతో అక్కడి బలగాలకు భారీ ప్రాణనష్టం సంభవించిందన్నారు.

యుద్ధంలో ప్రాణాలు కోల్పోయిన విదేశీ సైనికుల పేర్లు బయటకు రాకుండా రష్యా జాగ్రత్త పడుతోందన్నారు. కుర్స్క్ ప్రాంతంలో తమ సైన్యం ముగ్గురు ఉత్తర కొరియా సైనికులను హతమార్చి వారి గుర్తింపు పత్రాలను స్వాధీనం చేసుకుందని తెలిపారు. అయితే అందులో వారి పేర్లు, వివరాలను మార్చేసి రష్యాకు చెందిన వారిగా తప్పుడు పత్రాలు సృష్టించినట్లు గుర్తించామని పేర్కొన్నారు.

"గత రెండు రోజులుగా కుర్స్ ప్రాంతంలోని మఖ్నోవ్కా గ్రామ సమీపంలో జరుగుతున్న యుద్ధంలో మా బలగాలు పైచేయి సాధిస్తున్నాయి. ఇది యుద్ధంలో మాకు మరో ముఖ్యమైన ముందడుగు" అని జెలెన్స్కీ అన్నారు. స్వేసా పట్టణంలో రష్యా చేసిన దాడుల్లో పలు నివాస భవనాలు దెబ్బతిన్నాయని, రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోందని అన్నారు.

2022 ప్రారంభం నుంచి రష్యా- ఉక్రెయిన్ మధ్య యుద్ధం నడుస్తోంది. యుద్ధాన్ని ఆపాలని ప్రపంచ దేశాలు ఎంతగా ప్రయత్నిస్తున్నా ముగింపు ఛాయలు ఎక్కడా కనిపించడం లేదు. రష్యా సరిహద్దు ప్రాంతమైన కుర్స్‌ని మూడు గ్రామాల్లో దాదాపు 10వేల మంది కిమ్ సైనికులు పోరాడుతున్నారు. యుద్ధంలో పోరాడే శక్తి వారికి లేకపోవడంతో ప్రాణనష్టం ఎక్కువగా ఉంటోందని అమెరికా సైతం అభిప్రాయం వ్యక్తం చేసింది. మరోవైపు చనిపోయిన ఉత్తర కొరియా సైనికుల ముఖాలను గుర్తుపట్టకుండా పుతిన్ సేనలు కాల్చేస్తున్నాయని జెలెన్స్కీ ఇటీవల ఆరోపించారు.




# సిడ్నీ టెస్టులో విజయం.. డబ్ల్యూటీసీ ఫైనల్ బెర్తుకు ఆసీస్

రసవత్తరంగా మారుతుందని భావించిన సిడ్నీ టెస్టులో ఎలాంటి అద్భుతం జరగలేదు. బుమ్రా బౌలింగ్ చేయకపోవడంతో ఆసీస్ ఎదుట ఉంచిన 162 పరుగుల లక్ష్యాన్ని భారత్ కాపాడుకోలేకపోయింది. ఆస్ట్రేలియా కేవలం 27 ఓవర్లలోనే నాలుగు వికెట్లను కోల్పోయి టార్గెట్‌ను ఛేదించింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 185 పరుగులు చేయగా.. ఆసీస్ 181 పరుగులకు పరిమితమైంది. ఇక రెండో ఇన్నింగ్స్ టీమిండియా 157 పరుగులకు పరిమితమైంది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా స్కాట్ బోలాండ్, ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ జస్‌ప్రీత్ బుమ్రా అవార్డులు సాధించారు.

**దూకుడే మంత్రం..**

బుమ్రా లేకపోవడంతో భారత బౌలింగ్‌పై ఆసీస్ ఓపెనర్లు ఎదురు దాడికి దిగారు. యువ ఓపెనర్ సామ్ కొన్‌స్టస్ (22) వచ్చీ రావడంతోనే దూకుడు ప్రదర్శించాడు. ప్రధాన పేసర్ సిరాజ్ కూడా ఆరంభంలో లెగ్ సైడ్ బంతులు వేయడంతో ఆసీస్ పని ఇంకా సులువైంది. మొదటి రెండు ఓవర్లలోనే 26 పరుగులను ఆసీస్ ఓపెనర్లు రాబట్టారు. అయితే, ప్రసిధ్ కృష్ణ (3/65) స్వల్ప వ్యవధిలో వికెట్లు తీసి ఆసీస్‌పై ఒత్తిడి పెంచాడు. ఉస్మాన్ ఖవాజా (41) హాఫ్ సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. సిరాజ్ (1/69) బౌలింగ్‌లో ఔటయ్యాడు. అయితే, ట్రావిస్ హెడ్ (34), వెబర్ (39) ఐదో వికెట్‌కు అజేయంగా 58 పరుగులు జోడించి ఆసీస్‌ను గెలిపించారు. స్టీవ్ స్మిత్ (4), మార్నస్ లబుషేన్ (6) విఫలమయ్యారు.

**అదే తేడా..**

ఆసీస్‌లో సిరీస్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ బుమ్రా.. రెండో ఇన్నింగ్స్ బౌలింగ్‌కు రాలేదు. ఇదే భారత్ను ఇబ్బందికి గురి చేసింది. సిరాజ్, ప్రసిద్, నితీశ్‌తో కూడిన పేస్ విభాగం ఆసీస్ ను అడ్డుకోలేకపోయింది. అదే బుమ్రా ఉండుంటే.. ఆస్ట్రేలియా బ్యాటర్లు స్వేచ్ఛగా ఆడేందుకు ప్రయత్నించేవారు కాదు. అప్పటికీ త్వరగానే మూడు వికెట్లను పడగొట్టినా... ఖవాజా, హెడ్, వెబర్‌ను కట్టడి చేయలేకపోయారు. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు బుమ్రా 32 వికెట్లు తీశాడు. ఇప్పుడీ కీలక సమయంలో బుమ్రా సేవలు లేకపోవడంతో సిరీస్ ను సమం చేసే అవకాశాన్ని భారత్ చేజార్చుకుంది.

# బుమ్రా మా 15 మందిని వణికించాడు

**- ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్**

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాపై ఆస్ట్రేలియా విధ్వంసకర బ్యాటర్ ట్రావిస్ హెడ్ ప్రశంసల జల్లు కురిపించాడు. చివరి టెస్ట్ రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్ చేయకపోవడం వల్లే తమ విజయం సాధ్యమైందని అభిప్రాయపడ్డాడు. ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన ఆఖరి టెస్ట్‌లో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో టీమిండియా ఓడించింది. ఈ విజయంతో 10 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత 3-1తో బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని సొంతం చేసుకుంది.

ఈ గెలుపుతో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌కు కూడా చేరుకుంది. ఈ విజయానంతరం మాట్లాడిన ట్రావిస్ హెడ్ బుమ్రాపై ప్రశంసల జల్లు కురిపించాడు. ఈ సిరీస్‌లో బుమ్రా అసాధారణ ప్రదర్శన కనబర్చాడని కొనియాడాడు. తాను టెస్ట్ క్రికెట్ ఆడుతున్నప్పటి నుంచి తాను చూసి అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన బుమ్రాదేనని అభిప్రాయపడ్డాడు.

'జస్‌ప్రీత్ బుమ్రా లేకపోవడంతో మా విజయం సులువైంది. ఈ సిరీస్‌లో బుమ్రా మాకు ఎన్నో పీడకలలు మిగిల్చాడు. బుమ్రా లాంటి అత్యుత్తమ బౌలర్‌ను ఎదుర్కొన్నామని భవిష్యత్తులో కథలు



కథలుగా చెప్పుకుంటాం. సిడ్నీ టెస్ట్ నాలుగో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్ చేయడం లేదనే విషయం తెలిసి మా డ్రెస్సింగ్ రూమ్ అంతా సంతోషంలో మునిగిపోయింది. మా జట్టులోని 15 మంది ఆటగాళ్లను బుమ్రా తన బౌలింగ్‌తో భయపెట్టాడు.

నా టెస్ట్ కెరీర్‌లో నేను చూసిన అత్యుత్తమ వ్యక్తిగత ప్రదర్శన బుమ్రాదే. ఈ సిరీస్‌లో అతను మాకు నరకం చూపించాడు. బుమ్రాకు ఇది అసాధారణ సిరీస్‌గా మిగిలిపోతుంది. టీమిండియా ఓపెనర్ యశస్వి జైస్వాల్ కూడా అద్భుతంగా ఆడాడు. నితీష్ కుమార్ రెడ్డి ప్రతిభ గురించి నాకు తెలుసు.

చివరి టెస్ట్‌లో లక్ష్యం చిన్నది కావడంతో ఎలాంటి ఒత్తిడి లేకుండా స్వేచ్ఛగా ఆడాం. మూమెంటమ్ కోసం వేచి చూశాం. 20, 30 పరుగులు చేసినా విజయం సాధించవచ్చని భావించాం. గత రెండు ఇన్నింగ్స్‌ల్లో విఫలమవ్వడం తీవ్ర నిరాశకు గురి చేసింది. ఉస్మాన్ ఖవాజాతో చిన్న భాగస్వామ్యాన్ని నెలకొల్పి.. బ్యూ వెబ్‌స్టర్‌తో అదే మూమెంటమ్‌ను కొనసాగించాను. 'అని ట్రావిస్ హెడ్ చెప్పుకొచ్చాడు.

ఈ సిరీస్‌లో ట్రావిస్ హెడ్ 56 సగటుతో 448 పరుగులు చేసి హయ్యెస్ట్ స్కోరర్‌గా నిలిచాడు. ఇందులో రెండు శతకాలు ఉన్నాయి. అతని బ్యాటింగ్ టీమిండియా పతనాన్ని శాసించింది. జస్‌ప్రీత్ బుమ్రా 9 ఇన్నింగ్స్‌ల్లో 32 వికెట్లు తీసాడు. సిడ్నీ టెస్ట్‌లో అతను కేవలం 10 ఓవర్లు మాత్రమే బౌలింగ్ చేశాడు. వెన్ను గాయంతో మధ్యలోనే తప్పుకున్నాడు. లేదంటే మరో 5-8 వికెట్లు ఖాతాలో వేసుకునేవాడు. ఈ సిరీస్‌లో భారత్ ఓడినా.. 32 వికెట్లు తీసిన బుమ్రానే మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ వరించింది.




# చరిత్ర సృష్టించిన బుమ్రా..

**ఓడినా మ్యాన్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్!**

టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చరిత్ర సృష్టించాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని 3-1తో టీమిండియా కోల్పోయినా.. బుమ్రా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ అందుకున్నాడు. ఈ సిరీస్‌లో 9 ఇన్నింగ్స్‌ల్లో 13.06 యావరేజ్‌తో 32 వికెట్లు పడగొట్టాడు. ఇందులో మూడు సార్లు ఐదు వికెట్ల ఘనత ఉండటం విశేషం. రెండు సార్లు 9 వికెట్ల ఘనతను అందుకున్నాడు. ఆస్ట్రేలియాతో అత్యధిక వికెట్లు తీసిన తొలి భారత బౌలర్‌గా నిలిచిన బుమ్రా.. బిషన్ సింగ్ బేడీ(31 వికెట్లు) రికార్డ్‌ను అధిగమించాడు.

ఐసీసీ టోర్నీల్లో మాత్రమే ఓడిన జట్ల ఆటగాళ్లకు ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్స్ ఇస్తారు. ద్వైపాక్షి సిరీస్‌ల్లో గెలిచిన జట్టుకు చెందిన ఆటగాళ్లే ఈ అవార్డ్ అందజేస్తారు. కానీ ఈ సిరీస్‌లో బుమ్రా అత్యుత్తమ ప్రదర్శనకు ఫిదా అయిన నిర్వాహకులు అతనికి ప్లేయర్ ఆఫ్ ది అవార్డ్ అందజేశారు. ఆసీస్ గడ్డపై ఓ టెస్ట్ సిరీస్‌లో 20 వికెట్ల కంటే ఎక్కువ పడగొట్టిన బౌలర్లలో రెండో అత్యుత్తమ బెస్ట్ యావరేజ్ కలిగిన బౌలర్‌గా నిలిచాడు. రిచర్డ్ హ్యాడ్లీ(1985లో 12.15 సగటు) బుమ్రా కంటే ముందున్నాడు.

ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా గడ్డపై మ్యాన్ ఆఫ్ ది సిరీస్ గెలిచిన తొలి భారత ఆటగాడిగానూ బుమ్రా చరిత్రకెక్కాడు. ఇంగ్లండ్ పర్యటన 2022-23లో బుమ్రా ఐదు టెస్ట్‌ల్లో 23 వికెట్లు తీసి హయ్యెస్ట్ వికెట్ టేకర్‌గా ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్ అందుకున్నాడు.

గతేడాది సౌతాఫ్రికా గడ్డపై రెండు టెస్ట్‌ల్లో 12 వికెట్లు పడగొట్టాడు. సఫారీ గడ్డపై ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అవార్డ్స్ గెలుచుకున్న తొలి భారత ఆటగాడిగా చరిత్రకెక్కాడు. మూడు సెనా దేశాలపై ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అందుకున్న తొలి భారత ఆటగాడు కూడా బుమ్రానే.

బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అందుకున్న రెండో పేసర్ జస్‌ప్రీత్ బుమ్రానే. 2007-08లో ఆస్ట్రేలియా దిగ్గజ పేసర్ బ్రెట్ లీ తొలిసారి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్ అందుకున్నాడు. తొలి టెస్ట్‌లో టీమిండియాను నడిపించిన బుమ్రా.. చారిత్రాత్మక విజయాన్నందించాడు. చివరి టెస్ట్‌లోనూ జట్టును నడిపించిన బుమ్రా వెన్ను గాయంతో మధ్యలోనే తప్పుకున్నాడు. బుమ్రా గైర్హాజరీ టీమిండియా విజయవకాశాలను దెబ్బతీసింది.

# టీమిండియా పేసర్ ప్రసిధ్ కృష్ణ రేర్ రికార్డు

**- స్టీవ్ స్మిత్‌ను ఔట్ చేసిన మొదటి బౌలర్‌గా రికార్డు!**




ఆసీస్-భారత్ మధ్య జరిగిన ఐదో టెస్ట్‌లో టీమ్ఇండియా యంగ్ పేసర్ ప్రసిద్ధ్ కృష్ణ అరుదైన ఫీట్ సాధించాడు. టెస్టు కెరీర్‌లో 9999 పరుగులు చేసిన స్టీవ్ స్మిత్, 10 వేల మార్కును అందుకోవడానికి 1 పరుగు దూరంలో ప్రసిద్ధ్ బౌలింగ్‌లో ఔట్ అయ్యాడు. ఈ క్రమంలో టెస్టు క్రికెట్ చరిత్రలో ఓ బ్యాటర్‌ని 9,999 పరుగుల వద్ద ఔట్ చేసిన మొట్టమొదటి బౌలర్‌గా నిలిచాడు ప్రసిధ్ కృష్ణ.

**మొదటి బౌలర్‌గా**

అంతకుముందు శ్రీలంక మాజీ బ్యాటర్ మహేల జయవర్ధనే కూడా 9,999 వద్ద ఔట్ అయ్యాడు. అయితే అతను సౌతాఫ్రికాతో మ్యాచ్‌లో జాక్వస్ కలిస్ చేతిలో రనౌట్ అయ్యాడు. గతంలో విండీస్ దిగ్గజం బ్రియాన్ లారా 9,990-10వేల పరుగుల మధ్య రెండు సార్లు ఔట్ అయ్యాడు. 2004లో ఇంగ్లాండ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో లారా 9,993 టెస్టు పరుగుల వద్ద రెండు సార్లు పెవిలియన్‌కు చేరాడు.

**ఒక్క పరుగు దూరంలో 10వేల మార్క్**

ఆసీస్ బ్యాటర్ స్టీవ్ స్మిత్ 10 వేల టెస్టు పరుగుల మార్కును అందుకోవడానికి శ్రీలంకతో సిరీస్ దాకా వేచి చూడాల్సిందే. శ్రీలంకతో జరగబోయే సిరీస్‌లో స్మిత్ ఒక రన్ చేస్తే టెస్టుల్లో 10వేల క్లబ్‌లో చేరిపోతాడు. ఈ క్రమంలో రికీ పాంటింగ్, అలన్ బోర్డర్, స్టీవ్ వా తర్వాత 10వేల టెస్టు పరుగులు చేసిన నాలుగో ఆసీస్ బ్యాటర్‌గా నిలుస్తాడు.

**అదరగొట్టిన స్టీవ్ స్మిత్**

బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో మొదటి మూడు ఇన్నింగ్స్‌లో స్టీవ్ స్మిత్ 19 పరుగులే చేశాడు. ఆ తర్వాత పుంజుకుని బ్రిస్బేన్ టెస్టులో సెంచరీ (104) బాదాడు. అలాగే మెల్‌బోర్న్ టెస్టులో మరో శతకం (140) పరుగులు చేశాడు. ఆ మ్యాచ్‌లో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. తాజాగా జరిగిన మ్యాచ్‌లో 4 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ప్రసిధ్ కృష్ణ ఓవర్‌లో స్లిప్‌లో క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు స్టీవ్ స్మిత్. దీంతో టెస్టుల్లో 10 వేల పరుగుల మార్క్‌కు ఒక రన్ దూరంలో నిలిచిపోయాడు.

**సిరీస్‌ను గెలిచిన ఆసీస్**

కాగా, సిడ్నీ వేదికగా జరిగిన ఐదో టెస్టులో ఆసీస్ విజయం సాధించింది. భారత్‌పై ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఈ క్రమంలో 3-1 తేడాతో ఐదు టెస్టుల సిరీస్‌ను చేజిక్కించుకుంది. దీంతో వరుసగా రెండోసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ ఫైనల్‌కు ఆస్ట్రేలియా చేరుకుంది. ఈ ఓటమితో భారత్ ప్రపంచ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది.

బ్లో అప్
మీనాక్షి చౌదరి



# ఫన్, ఎమోషనల్ మూమెంట్స్‌తో

## బాలయ్యతో రామ్‌చరణ్ ఎపిసోడ్ ప్రోమో..

టాలీవుడ్ నటసింహం బాలకృష్ణ హీరో గానే కాకుండా ఓటిటి షోలో హోస్ట్ గా కూడా చేస్తున్న సంగతి తెలిసిందే. అలా మన తెలుగు స్ట్రీమింగ్ యాప్ ఆహా లో చేస్తున్న అన్ స్టాపబుల్ షోకి సెన్సేషనల్ రెస్పాన్స్ వచ్చింది. ఇక ఈ షోలో ఇప్పుడు వరకు మూడు సీజన్లు కంప్లీట్ అయ్యి ఇపుడు నాలుగో సీజన్లో సెన్సేషనల్ హిట్ అయ్యింది. ఇక లేటెస్ట్ గా ఈ షోకి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ రాగా ఈ అవైటెడ్ ఎపిసోడ్ తాలూకా ప్రోమోని మేకర్స్ రిలీజ్ చేయగా ఈ ప్రోమో మాత్రం ప్యూర్‌గా ఉందని చెప్పాలి.



బాలయ్యతో చరణ్‌కి ఎప్పుడు నుంచో మంచి బాండింగ్ ఉందని అందరికీ తెలిసిందే. ఇపుడు ఈ ప్రోమోలో కూడా వారి నడుమ ఎంటర్టైన్మెంట్‌గాని ఎమోషనల్ కన్వర్జేషన్‌లు ఎంతో అలరించాయి. అలాగే ఇదే ఎపిసోడ్ లో శర్వానంద్ ఎంట్రీ, తనతో మాటలు రామ్ చరణ్ పై కొన్ని తెలియని అంశాలు వంటివి ముగ్గురు నడుమ మంచి ఫన్‌ని జెనరేట్ చేసాయి. ఇక దీనితో పాటుగా చరణ్ తన తండ్రి మెగాస్టార్ చిరంజీవి కోసం కానీ తన బిడ్డ పుట్టినపుడు ఎమోషనల్ భావాలు ఇంకా తన కూతురు క్లిన్ కారా ని ఎప్పుడు చూపిస్తారు అంటే తాను నన్ను ఎపుడు నాన్న అని పిలుస్తుందో ఆరోజున అందరికీ చూపిస్తా అని చెప్పడం వంటివి ఎంతో ఎమోషనల్ గా అనిపించాయి. ఇక ఫైనల్ గా డార్లింగ్ హీరో ప్రభాస్ తో ఫోన్ కాల్ లో చరణ్ కోసం ప్రభాస్ చెప్పున్న కొన్ని సీక్రెట్స్ వంటివి ఓ రేంజ్‌లో ఎంటర్టైనింగ్ గా కనిపించాయి. మరి ఈ క్రేజీ ఎపిసోడ్ ని ఆహా వారు ఈ జనవరి 8న సాయంత్రం 7 గంటలకి స్ట్రీమింగ్ కి తీసుకొస్తున్నారు. ఆహా లో డోంట్ మిస్.



## పవన్‌కి చరణ్ ప్రత్యేక కృతజ్ఞతలు !

*'గేమ్ ఛేంజర్' ప్రీ-రిలీజ్ ఈవెంట్ కి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వచ్చిన సంగతి తెలిసిందే. తెలుగు సినీ పరిశ్రమకు ఏపీ ప్రభుత్వం ఎప్పుడూ సహకారం అందిస్తుందని పవన్ కళ్యాణ్ సుదీర్ఘమైన స్పీచ్ ఇచ్చారు. ఈ సందర్భంగా రామ్ చరణ్, ఒక భావోద్వేగ సందేశాన్ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ పవన్ కళ్యాణ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ క్రమంలో పవన్ తో దిగిన ఫోటోలను కూడా పంచుకున్నారు.*

*ఇంతకీ, చరణ్ ఏం మెసేజ్ చేశారంటే..“ప్రియమైన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, మీ అన్నయ్య కొడుకుగా, ఒక నటుడిగా, ఒక భారతీయుడిగా నేను మిమ్మల్ని ఎప్పుడూ గౌరవిస్తాను. ఎల్లప్పుడూ నాకు అండగా ఉండి నాకు మద్దతు ఇస్తున్నందుకు మీకు ధన్యవాదాలు. నన్ను ఎప్పుడూ ప్రేమిస్తూ నాకు ఆశీర్వాదం ఇస్తున్నందుకు మీకు ప్రత్యేక కృతజ్ఞతలు' అని చరణ్ తన పోస్ట్ లో రాసుకొచ్చారు.*

*కాగా ఈ మూవీకి తమన్ స్వరాలు సమకూర్చారు. ఎస్‌జే సూర్య, శ్రీకాంత్, అంజలి, సునీల్, ప్రకాశ్‌రాజ్, జయరామ్ కీలకపాత్రలు పోషిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో 'గేమ్ ఛేంజర్' విడుదల కానుంది.*



## 12న డాకు తాండవం

సంక్రాంతికి వస్తున్న సినిమాలకు తెలంగాణ రాష్ట్రంలో టికెట్స్ రేట్స్ హైకు ఉండే అవకాశాలైతే కనిపించడం లేదు. అంతగా సీఎం రేవంత్ రెడ్డి పట్టుపట్టేశారు. కానీ ఏపీలో మాత్రం సంక్రాంతి సినిమాలకు సూపర్ బొనాంజా అనేలా టికెట్ల ధరలతో పాటు బెనిఫిట్ షోలకు అనుమతులు వచ్చేశాయి. ఇప్పటికే గేమ్ చేంజర్ సినిమాకు టికెట్ల ధరలు పెంచుకోవడానికి, బెనిఫిట్ షోలకు అనుమతులు ఇచ్చిన ప్రభుత్వం.. ఇప్పుడు బాలయ్య డాకు మహారాజ్ సినిమాకు కూడా హైక్ ఇస్తూ జీవో విడుదల చేసింది. ఈ జీవో ప్రకారం డాకు మహారాజ్ సినిమాకు ఏపీలో జనవరి 12 నుండి 25 వరకు టికెట్ల ధర సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ. 110కి, మల్టీప్లెక్స్ థియేటర్లలో రూ. 135 పెంచుకునే వెసులుబాటుని కల్పించింది. రోజుకు ఒక అదనపు షో అనుమతిని కూడా ఇచ్చింది. ఉదయం 4 గంటల ప్రత్యేక షోకు అనుమతి ఇస్తూ.. బెనిఫిట్ షోకు ఒక్కో టికెట్ ధర జీఎస్టీతో కలిపి రూ.500గా ఫిక్స్ చేశారు. దీంతో చిత్రయూనిట్ మాత్రమే కాకుండా.. బాలయ్య ఫ్యాన్స్ కూడా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఈ హైక్కు సంబంధించిన జీవో సామాజిక మాధ్యమాలలో వైరల్ అవుతోంది.

డాకు మహారాజ్ సినిమాలో ఇప్పటి వరకు కనిపించని అవతార్ బాలయ్య కనిపించబోతున్నారు. ఇప్పటికే విడుదలైన ట్రైలర్ సినిమాపై భారీగా అంచనాలను పెంచేసింది. ఇక జనవరి 12న థియేటర్లలో డాకు తాండవమే తరువాయి.. అనేలా నందమూరి ఫ్యాన్స్ సినిమా కోసం వెయిట్ చేస్తున్నారు.

## బాలీవుడ్ హీరోయిన్‌పై నెటిజన్ల సెటైర్లు

బాలీవుడ్ బోల్డ్ బ్యూటీ విద్యాబాలన్ పై పలువురు నెటిజన్లు సీరియస్ అవుతూ పోస్ట్ లు పెడుతున్నారు. కారణం.. రోహిత్ శర్మ కావడం విశేషం. ఐదో టెస్టు నుంచి తప్పుకున్న రోహిత్ శర్మపై విద్యాబాలన్ రియాక్ట్ అవుతూ.. 'రోహిత్ శర్మ, వాట్ ఏ సూపర్‌స్టార్' అని పోస్ట్ చేసింది. ఆ పోస్ట్ చూసి ఓ నెటిజన్ 'ముందు అతడిని మీరు ఇన్‌స్టాలో ఫాలో అవ్వండి మేడం. ఆ తర్వాత మీరు రోహిత్ శర్మకి సపోర్ట్ చేయండి' అంటూ సెటైర్ వేశాడు.

అయితే రోహిత్ పీఆర్ టీమ్ విద్యాబాలన్ తో ఇలా పోస్ట్ చేయించిందని మరి కొందరు నెటిజన్లు పోస్ట్‌లు పెడుతున్నారు. గతంలో కూడా విద్యాబాలన్ తనకు సంబంధం లేని విషయాల్లో కూడా ఇలాగే పోస్ట్స్ చేసి ప్రమోషన్స్ చేసిందని.. కాబట్టి, ఆమె పోస్ట్ లను మనం సీరియస్ గా తీసుకోవాల్సిన అవసరం లేదు' అంటూ కొందరు నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి విద్యాబాలన్ అనుకోకుండా ఈ విషయంలో ఇరుక్కున్నారు.

ఇక సినిమాల విషయానికి వస్తే.. విద్యాబాలన్ కీలక పాత్రలో నటించిన 'భూల్ భూలయ్యా 3' చిత్రం మంచి విజయాన్ని అందుకుంది. హారర్ కామెడీగా తెరకెక్కిన ఈ సినిమాలో ఆమె మంజులిక పాత్రలో నటించి మెప్పించింది.



# శివతాండవానికి నెటిజన్లు ఫిదా



అక్కినేని నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా తెరకెక్కుతున్న చిత్రం 'తండేల్'. ఈ సినిమాకి చందూ మొండేటి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాస్ ఈ సినిమాని నిర్మిస్తున్నారు. ఐతే, 'తండేల్' చిత్రం నుంచి విడుదలైన 'శివ శక్తి' పాటలో సాయిపల్లవి డాన్స్‌పై ప్రేక్షకులు ప్రశంసలు కురిపిస్తున్నారు. పూనకం వచ్చినట్లుగా ఆమె శివ తాండవం చేశారని, నాగ చైతన్య కూడా ఎప్పుడూ లేనంత ఎనర్జిటిక్‌గా స్టెప్పులు వేశారని నెటిజన్లు పోస్ట్ లు పెడుతున్నారు.

ముఖ్యంగా ఈ 'శివ శక్తి' పాట రూపంలో సాయిపల్లవి కెరీర్ లో మరో స్పెషల్ సాంగ్ వచ్చి చేరింది. కాగా శ్రీకాకుళంలో శ్రీముఖలింగం అని ఓ పురాతన శివాలయం ఉంది. ఈ ఆలయంలో మహా శివరాత్రిని అపారమైన భక్తితో ఎంతో వైభవంతో గొప్ప పండుగగా నిర్వహిస్తారు. కాగా, ఈ ఆలయం ప్రేరణతో ఈ సినిమా కోసం ఈ శివరాత్రి పాటను ప్లాన్ చేసింది తండేల్ టీమ్. ఈ తండేల్ చిత్రం పాన్ ఇండియా సినిమాగా.. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.